
2వ పేజీలో...

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

# ఉగాది కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 30, మార్చి 2025 16 పేజీలు

# నేటి నుంచి శ్రీరామనవమి.. బ్రహ్మోత్సవాలు

- దేదీప్యమానంగా భద్రగిరిక్షేత్రం
- 90 శాతం ఏర్పాట్లు పూర్తి
- ముస్తాబవుతున్న శిల్పకళాశోభితమైన మిథిలాస్టేడియం
- కలెక్టర్ చొరవతో ప్రత్యేక ఆకర్షణగా కూలింగ్ ఎయిర్‌ఫాగ్
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

## మృత్సంగ్రహణం, అంకురార్పణలతో ఉత్సవాలు ప్రారంభం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి అయిన ఆదివారం వసంతపక్ష ప్రయుక్త నవాహ్నిక శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభంకానున్నాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఏప్రిల్ 6వ తేదీన శ్రీసీతారాముల పరిణయం, 7వ తేదీ శ్రీస్వామి వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవోపేతంగా జరగనుంది. ఈ వేడుకకు అత్యంత శోభాయమానంగా శిల్పకళానైపుణ్య సంశోభితమైన మిథిలా స్టేడియంలోని కల్యాణమండపం ఆకర్షణీయంగా ముస్తామైంది. దేవాలయానికి విద్యుద్దీపాలంకరణ చేపట్టడంతో దేదీప్యమానంగా వెలుగొందుతుంది.

ఈ తరుణంలో ఆదివారం ఉగాది పండుగను పురస్కరించుకుని ఉగాది ప్రసాద వితరణ, ఉదయం 9 గంటల నుంచి ఉత్సవారంభం జరగనుంది. ఋత్విక్ వరణం -రక్షాబంధనం -

2 లో..

# ఎండుటాకులపై రక్తపు దారలు

## సుక్మా జిల్లాలో మరో ఎన్ కౌంటర్

- అటవీ ప్రాంతంలో తుపాకుల మోత
- నేలకొరుగుతున్న విప్లవ కారులు
- 17 మంది మావోయిస్టులు మృతి
- మృతుల్లో 11 మంది మహిళలు
- నలుగురు జవాన్లకు గాయాలు
- మృతుల్లో ఎస్‌జడ్ సీ సభ్యుడు జగదీష్
- ఇతని తలపై రూ.25 లక్షల రివార్డు



చర్ల : మార్చి 29, (ప్రభాతవార్త)

2వ పేజీలో...

# పదవ తరగతి జవాబు పత్రాలకు భద్రత కరువు

- ఆర్టీసి బస్సులో జవాబు పత్రాలు తరలిస్తుండగా
- చినిగిపోయిన బండిల్
- బయటపడిన జవాబు పత్రాలు
- పోస్టల్ అధికారులు, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో
- ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు

2వ పేజీలో...



ఖమ్మం విద్యావిభాగం, మార్చి29, ప్రభాతవార్త:

# మంత్రి తుమ్మల కృషి

- నెరవేరిన రైతుల కల
- నేడు ఫ్యాక్టరీ శంకుస్థాపనకు వస్తున్న మంత్రి తుమ్మల
- 5 వేలు మంది రైతులతో సభ
- సభ ఏర్పాట్లు పరిశీలించిన ఆయిల్ పెడ్ జిఎమ్ సుధాకర్ రెడ్డి



సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డాక్టర్ దయానంద్, ఆయిల్‌ఫెడ్ జీఎం

2వ పేజీలో...

**సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నాలుగు దశాబ్దాల రాజకీయచరిత్రలో తనకంటూ ఉమ్మడి జిల్లాలో నే కాకుండా రాష్ట్రంలోనే ఆయనకు ఓ ప్రత్యేకత



## మంత్రి తుమ్మల కృషి...

**(మొదటి పేజీ తరువాయి..)**

ఉంది. మొదట తనకు జన్మనిచ్చిన తల్లి అయితే, తర్వాత రాజకీయ భిక్ష పెట్టిన తొలి సత్తుపల్లి నియోజకవర్గాన్ని జిల్లాలోనే కాదు రాష్ట్రంలో ఏ మూలనున్న ముందు సత్తుపల్లి ప్రజల అవసరాలు అభివృద్ధి నా ధ్యేయం అంటూ నాటి నుండి నేటి వరకు సత్తుపల్లి అభివృద్ధికి కృషి చేస్తున్న కృషివలుడు తుమ్మల అనటలో అతిశయోక్తి లేదు. నియోజకవర్గంలో ఐదు మండలాల్లో ఏంసూరు మండలం సాగునీటి సౌకర్యం లేక భూగర్భ జలాలు అడుగంటి పంటల పండగ ఇబ్బంది పడుతున్న ప్రజలకు నాడు మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు బేతుపల్లి చెరువు నుంచి ఎన్టీఆర్ కెనాల్ ద్వారా ఏంసూరు మండల రైతాంగానికి కాలువల ద్వారా చెరువులకు నీరు అందించి మండ లంలో నేడు రెండు పంటలు పండించుకోవటానికి అపర భగీరధుడిగా తుమ్మల రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేశాడు. అదేవిధంగా నేడు ప్రభుత్వం వరికి బదులు వాణిజ్య పంటలైన పామాయిల్ పంట అధిక దిగుబడులతో పాటు లాభాలు తెచ్చిపెడుతున్న ఈ పంటపై రైతాంగాన్ని ప్రోత్సహించడ మే కాకుండా రైతులు పండించిన గెలలు సైతం దూర ప్రాంతాలకి వెళ్ళకుండా అందుబాటులో ఉండేందుకు ఈ మండలంలో నే దాదాపు 100 కోట్ల రూపాయలు అంచనా తో వర్టికల్ స్టెరిలైజేషన్ అత్యాధునిక టెక్నాలజీతో తొలిత గంటకు 15 టన్నుల సామర్థం తో నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీని ఏ జిల్లాకి పోనీ కొండ ఈ మండలంలోని నిర్మించడానికి తుమ్మల కృషి పట్టుదల ఈ ప్రాంతంపై ఉన్న ఆయన మమకారాన్ని రైతాంగం చిరస్థాయి గా మర్చిపోకుండా చెరగని ముద్రగా నిలిచింది.

**నేడు మంత్రి తుమ్మల చే ఫ్యాక్టరీ భూమి పూజ:**

వేంసూరు మండలం కల్లూరుగూడెం గ్రామంలోని 42 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఆయిల్ పేడ్ ఆధ్వర్యంలో నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీ ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం సాయంత్రం మూడు గంటలకు భూమి పూజ చేయనున్నారు. అనంతరం నిర్మాణ ప్రదేశం వద్ద నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతాంగం చే పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల ప్రసంగించనున్నారు. నియోజకవర్గంలో ఐదు మండలాల నుంచి 5 వేలు మంది రైతులను సమీకరించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శనివారం ఫ్యాక్టరీ ప్రదేశం వద్ద విలేకరులతో చెప్పారు. ఈరోజు మర్లపాడు రింగ్ సెంటర్ నుంచి రైతులతో ఫ్యాక్టరీ ప్రదేశం వద్దకు పెద్ద ఎత్తున ర్యాలీతో వెళ్లనున్నట్లు డాక్టర్ దయానంద తెలిపారు. వీరి వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు చల్లగుల్ల నరసింహారావు దొడ్డ శ్రీనివాసరావు లు ఉన్నారు. సభా ఏర్పాట్లు పరిశీలించిన ఆయిల్ పెడ్ జీఎం : కల్లూరుగూడెం గ్రామంలో 42 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మిస్తున్న పామాయిల్ ఫ్యాక్టరీ స్థలం ప్రదేశం వద్ద ఆయిల్ పేడ్ జనరల్ మేనేజర్ హైదరాబాద్ టి సుధాకర్ రెడ్డి ప్రాజెక్ట్స్ మేనేజర్ హైదరాబాద్ ఎన్ శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఆయిల్ పెడ్ మేనేజర్ ఎం నాగబాబు లు ఆదివారం ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## నేటి నుంచి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని దేవస్థాన యంత్రాంగం రూ.2.5కోట్లు వెచ్చించి ఏర్పాట్లు గావిస్తు న్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. 90 శాతం ఏర్పాట్లను పూర్తి చేశారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. దేవాలయం, కళ్యాణ మండపం పరిసర ప్రాంతాలు చలువ పందిళ్ళు, చాందిని వస్త్రాలతో అలంకరిస్తున్నారు. ఏప్రిల్ 6,7వ తేదీలలో జరిగే శ్రీస్వామి వారి కళ్యాణం, మహాపట్టాభిషేకం కార్యాలను వీక్షించేందుకు వచ్చే భక్తుల సౌకర్యార్థమై వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ చొరవతో మిథిలాస్టేడియం ప్రాంగణం మొత్తం కూలింగ్ ఎయిర్ ఫాగ్‌ను ఏర్పాటు చేయనున్నారు. కాగా ఈ యేడు ఎయిర్‌కూలింగ్ ఫాగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శ్రీస్వామి వారి కళ్యాణం వీక్షించదలచిన భక్తులకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.భద్రాద్రిటెంపుల్.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే వెబ్‌సైట్‌లో సెక్టార్ టిక్కెట్లను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. అదేవిధంగా 5 ప్రసాదకౌంటర్‌లను ఏర్పాటు చేయనున్నారు. కోర్టు ఏరియా, రామానిలయం, సీతానిలయం, ఆలయంలో శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం వెనుక, క్యూలైన్ల వద్ద, స్టీమర్ రోడ్ (కళ్యాణ మండపం వెనుక వైపున పార్కింగ్ వద్ద) ఏర్పాటు చేయనుండగా, 8 తలంబ్రాల కౌంటర్‌లను సిద్ధం చేయనున్నారు. వీటిని స్టీమర్ రోడ్డు (కళ్యాణ మండపం వెనుక వైపున పార్కింగ్ ప్రదేశం వద్ద, విస్తా కాంప్లెక్స్, ఆర్టీసీ బస్టాండ్, కోర్టు ఏరియా, మార్కెట్‌యార్డు, కాలేజీ గ్రౌండ్, శ్రీఆంజనేయ స్వామి వారి పార్క్ మరియు పార్కింగ్ ఏరియా, భద్రాచలం నుంచి బయలుదేరు అన్ని ఆర్టీసీ బస్సు లలో విక్రయించనున్నారు.

**-ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్**

ఆదివారం నుంచి బ్రహ్మోత్స వాలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... కళ్యాణం తిలకించడానికి 250 మంది వివిఐపీలు, 500 మంది వీఐపీలు మరియు సీనియర్ ఐఎఎస్ ఆఫీసర్లు, హైకోర్టు, సుప్రీం కోర్ట్ జడ్జిలు వారి కుటుంబాలతో వచ్చే అవకాశం ఉన్నందున వారి హోదాలకు తగ్గట్టు కూర్చోవడానికి సీట్లు అమర్చాలని అన్నారు. అలాగే భక్తులకు కూడా ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని అందరికీ చల్లని గాలి వీచే విధంగా ఫాగ్ ఏర్పాటు చేస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు స్వామివారి కల్యాణాన్ని కనులారా చూసి దర్శనము చేసుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరాలని, కళ్యాణం కాగానే భక్తులు స్వామివారి తలంబ్రాల కోసం భక్తులు ఎవరు ఎగబడవద్దని, అందరికీ తలంబ్రాలు, ప్రసాదాలు దొరికే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు గ్యాలరీలోనే అందించడానికి సిబ్బందిని నియమించామని, భక్తులందరూ అధికారులందరికీ సహకారం అందించి స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని అన్నారు. ఐటీడీఏ ప్రాంగణంలో గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు చూపరులకు కనువిందు చేసేలా మ్యూజియంను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సారాజ్యంలో ముస్తాబు చేస్తున్నారని, ఆ మ్యూజియం కూడా సీఎం చేత ప్రారంభం చేయిస్తున్నామని, కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు తప్పనిసరిగా గిరిజన సాంప్రదాయాలకు సంబంధించిన మ్యూజియంను సందర్శించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రవీందర్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈ రవి, తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో గన్యా, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి జవాబు పత్రాలకు భద్రత కరువు

**ఆర్టీసి బస్సులో జవాబు పత్రాలు తరలిస్తుండగా చినిగిపోయిన బండిల్**

**బయటపడిన జవాబు పత్రాలు**

**పోస్టల్ అధికారులు, విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో**

**ఆందోళన చెందుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు**

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి29, ప్రభాతవార్త:** పదవ తరగతి జవాబు పత్రాల తరలింపులో ఆలసత్వం ఆలుముకుంది. శనివారం జరిగిన పదవ తరగతి బయాలజీ జవాబు పత్రాలను బండిల్‌గా తయారుచేసి కారేపల్లి నుంచి పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది ఆర్టీసి బస్సు లో తరలిస్తుండగా బండిల్స్ పగిలిపోయి జవాబుపత్రాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారం ఇటు విద్యాశాఖను అటు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌ను కలవరపెట్టగా వారి నిర్లక్ష్యానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. కారేపల్లిలోని




మోడల్‌స్కూల్‌లో వంద మందికి పైగా విద్యార్థులు పరీక్ష వ్రాశారు. వ్రాసిన జవాబు పత్రాలు విద్యాశాఖ సిబ్బంది బండిల్స్‌గా సీల్స్ వేసి సంబంధిత పోస్టల్ సిబ్బందికి అప్పగించారు. వారు కట్టుదిట్టంగా ఆర్ఎంఎస్ కార్యాలయానికి తరలించాల్సి ఉండగా మార్గమధ్యలోనే బండిల్స్‌కు చుట్టిన క్లాత్ చినిగిపోయి అందులో ఉన్న జవాబుపత్రాలు బయటకు కనిపిస్తున్నాయి. దీనిని గమనించిన కొందరు వ్యక్తులు సంబంధిత అధికారులకు సమాచారం అందివ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పదవతరగతి పరీక్షలు అత్యంత కట్టుదిట్టంగా నిర్వహిస్తున్నప్పటికి ఇటువంటి ఆనాలోచిత చర్యలు జవాబుపత్రాలకు భద్రతలేని వ్యవహారం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గతంలో ప్రశ్నాపత్రాల లికేజి చూచిరాతలు, మాస్‌కాఫీయింగ్, ప్రశ్నాపత్రాల తారుమారు ఒక ప్రశ్నానికి బదులు మరో ప్రశ్నాపత్రం రిలీజ్ చేయడం వంటివి వెలుగులోకి వచ్చేవి. ప్రస్తుతం వాటికి భిన్నంగా జవాబు పత్రాల బండిలు తరలింపులో తీవ్ర నిర్లక్ష్య వైఖరి వెలుగులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. పోస్టల్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది నిర్లక్ష్య వైఖరి విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. జరిగిన ఘటనపై ప్రభాతవార్త డిఈవో సోమశేఖర శర్మను వివరణ కోరగా పదవతరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించామని తమ శాఖ పరిధిలో ఎక్కడ ఎటువంటి నిర్లక్ష్యం లేదని పరీక్షలు ముగిశాక ఆయా బండిల్స్‌ను పోస్టల్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించామని వారి పరిధిలో ఈ ఘటన జరిగిందని తెలిపారు. జరిగిన తీరుపై డిఈవో, ఆర్డీవో ఇతర అధికారులు విచారణ జరిపి సంబంధిత వివరాలను జిల్లా కలెక్టర్‌కు ఇతర ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు.

## ఉగాది కానుకగా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:-** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని రేషన్‌కార్డులు ఉన్న లబ్దిదారులకు మంగళవారం నుండి ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయనుంది.కాంగ్రెస్ పభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకవిలువలతో కూడిన బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఈ కార్యక్రమం చేపట్టింది.జిల్లాలోని తెల్లరేషన్‌కార్డులు ఉన్న ప్రతి వ్యక్తికి 6కిలోల బియ్యం, అంత్యోదయ కార్డులు ఉన్న ప్రతి లబ్దిదారుడుకి 35కిలోల బియ్యం, అన్నపూర్ణ కార్డులు ఉన్న వారికి 10కిలోల చొప్పున సన్నబియ్యాన్ని చౌకధరల దుకాణం ద్వారా పంపిణీ చేయనున్నారు. అలాగే అంత్యోదయ కార్డులు ఉన్న ప్రతి లబ్దిదారుడుకి ఒక కిలో పంచదారను రూ13.50పైసలకు ఇవ్వనుంది. జిల్లాలోని మొత్తం కార్డులు, లబ్దిదారుల వివరాలు వాటి కేటాయింపులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

| నిత్యవసర వస్తువుల పేరు | పంపిణీ పరిణామము | రేషన్‌కార్డుల సంఖ్య | లబ్దిదారుల సంఖ్య | కేటాయింపు కిలోలల్లో |
|---|---|---|---|---|
| సన్నబియ్యం | ప్రతి వ్యక్తికి 6కేజిలు | తెల్లకార్డులు 383717 | 1070243 | 6421458 |
| సన్నబియ్యం | ప్రతి వ్యక్తికి 35కేజిలు | అంత్యోదయకార్డులు 27868 | 77783 | 954330 |
| సన్నబియ్యం | ప్రతి వ్యక్తికి 10కేజిలు | అన్నపూర్ణకార్డులు 3 | 5 | 30కిలోలు |

లబ్దిదారులు తమ రేషన్ షాపు పరిధిలో సన్నబియ్యాన్ని తీసుకోగలరని జిల్లా సివిల్ సప్లయి అధికారి తెలిపారు.

## ఎండుటాకులపై రక్తపు దారలు


**చర్ల : మార్చి 29, (ప్రభాతవార్త)**

దండకారణ్యంలో ( అడవి ) లో ఆకు రాలే కాలం అన్నలకు కష్టం కాలం ఈ వేసవి నాలుగు నెలల వ్యవధిలో ఉద్యమంలో అనేక ఆటుపొట్లను ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇంతటి దారుణ పరిస్థితిలో తలదాచుకోవడం సవాళ్లతో కూడిన అంశం..ఇటువంటి క్లిష్ట సమయంలో మావోయిస్టుల ఏరివేత సునాయసంగా సాందించ వచ్చని కేంద్రం ప్రభుత్వం మరింత దూకుడు ప్రదర్శిస్తుంది.కేంద్ర చత్తీస్‌గఢ్ రాష్ట్ర ఇంటిలిజెన్సీ వర్గాల సూచనలకు అనుగుణంగా భద్రతా బలగాలు అడవులను జల్లెడ పడుతున్నావు.ఈ క్రమంలో వరస ఎన్ కౌంటర్లు జరుగుతున్నారు....చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా కెరల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోగుండ గొండ సమీపంలోని ఉప్పంపల్లి అటవి ప్రాంతంలో మావోయిస్టులే లక్షంగా చేసుకొని సెర్చ్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా బలగాలు నక్సల్స్ స్థావరం కాల్పులు జరిపారు.భద్రతా బలగాలు జరిపిన కాల్పులకు మావోలు సైతం ఎదురుకాల్పులకు దిగారు.ఈ ఎదురు కాల్పుల్లో 17 మంది మావోయిస్టులు మృతిచెందగా నలుగురు జవాన్లకు గాయాలైయ్యాయి.మృతిచెందిన మావోయిస్టుల్లో 11 మంది మహిళలు ఉండగా 6గురు పురుషుల ఉన్నారు.ముగిసిన జగదీష్ ప్రస్థానంమృతుల్లో మావోయిస్టు అగ్రనేత ఎస్ జడ్ సిఎం సభ్యుడు జగదీష్ ఆలియాస్ బుధా శనివారం జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందటంతో ఉద్యమంలో ఆయన ప్రస్థానం నేటితో ముగిసింది.సుక్మా జిల్లా కుకనార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టేడబ్బా గ్రామానికి చెందిన జగదీష్ పార్టీ చురుగ్గా పనిచేసే వాడని ప్రస్తుతం దర్భా డివిజన్ ఇంచార్జీ పనిచేస్తున్నాడు.ఇతని తలపై చత్తీస్‌గఢ్ లో 25 లక్షల రివార్డు ఉంది.భద్రతా బలగాలపై జరిపిన పలు కేసుల్లో నిందుతుడిగా ఉన్నాడు.జీరామ్ ఊచకోత కేసులో 2023లో సుక్మా జిల్లాలోని అరన్ పూర్ లో డిఆర్జీ బలగాలపై దాడి చేసిన ఘటనలో నిందుతుడిగా ఉన్నాడని ఇతనిపై చత్తీసఘడ్ లో వివిధ పోలీస్ స్టేషన్లలో 12 కేసులు ఉన్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చావాన్ తెలిపారు.నక్సల్ జరిపిన కాల్పుల్లో గాయపడిన భద్రతా బలగాలను హుటాహుటిన అంబులెన్స్ సాయంతో స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించి అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం రాయ్ పూర్ తరలించారు.గాయపడిన జవాన్ల అరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిపారు.పట్టుబడిన ఆయుధాలునక్సల్స్ పై భద్రతా బలగాలు జరిపిన దాడిలో మావోయిస్టు లకు చెందిన ఆయుధాలు లభ్యమయ్యాయి.ఏకే 47 శిలిశి ఇన్సాస్ రైఫిల్ 303 రైఫిల్ రాకెట్ లాంఛర్స్ బిజీఎల్ రైఫిల్ పేలుడు సామాగ్రీ ఇతర వస్తువులను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఈ ఆపరేషన్ సుక్మా డిఆర్జీ సిఆర్పీఎఫ్ 159బిఎన్ కంపెనీ జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి.కాగా భద్రతా బలగాల దూకుడును చూస్తే ఈ వేసవి ముగిసేలోపు మరింత మంది మావోయిస్టులను ఉద్యమంలో నష్టపోవాల్సి వస్తుందేమో అన్న సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో విజిలెన్స్ దాడులు

**- మెడికల్ అన్‌ఫిట్‌లో జరిగిన అవకతవకలపై సీఎంవో విచారణ**

**- సదరు సీఎంవో, ఆమె భర్త, కుమార్తె, డ్రైవర్ల సెల్ఫోన్లు స్వాధీనం**



**కొత్తగూడెం, మార్చి 29 – ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి ప్రధాన ఆసుపత్రి చీఫ్ మెడికల్ అధికారిని సుజాత చేతి వాటంపై అందిన ఫిర్యాదుల మేరకు సింగరేణి విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. కోట్లు ఇచ్చి తెచ్చుకున్న పోస్టింగ్ కు అంతే మొత్తంలో వసూళ్ల చేసినట్లు ఆరోపనలు కూడా లేకపోలేదు. రెండు రోజుల్లో ఆమె పదవి కాలం ముగియనుండటంతో ‘ దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకునే’ పనిలో ఉన్న అధికారిని పై సింగరేణి విజిలెన్స్ అధికారుల దాడులు చేసినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించిన సింగరేణి లో కార్మికుల ఆనారోగ్య రీత్యా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే ప్రక్రియ లో బాగంగా మెడికల్ ఆన్ ఫిట్ లేదా ఫిట్ చేయవల్సిన అధికారి కావడం అలాగే నెల లో రెండు సార్లు మెడికల్ ఆన్ ఫిట్ నిర్వహిస్తుండటంతో ఇదే అదునుగా భావించి తన చేతి వాటం ప్రదర్శించుడంతో విసుగు చెందిన కార్మికులు విజిలెన్స్ అధికారులను ఆశ్రయించారు. దింతో రంగంలోకి దిగిన సింగరేణి విజిలెన్స్ అధికారుల కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో, తన కుటుంబ సభ్యుల పైన దాడులు నిర్వహించారు. గత నెల జరిగిన మెడికల్ ఆన్ ఫిట్ లో అవకతవకలపై విచారణ చేపట్టారు. చీఫ్ మెడికల్ అధికారిని సెల్, తన భర్త సెల్, కూతురు సెల్ స్వాధీనం చేసుకుని తనను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

ఇటీవల కాలంలో డాక్టర్ సుజాత సీఎంవోగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి జరుగుతున్న బోర్డు మెడికల్‌లో వచ్చిన పలు అవినీతి, ఆరోపనల నేపద్యంలో ఈ దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సీఎంవోకు సంబంధించిన సెల్ఫోన్లు, ఇద్దరు డ్రైవర్లు సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. వారి బ్యాంకు అకౌంట్లకు సంబంధించిన లావాదేవీలను పరిశీలించినట్లు తెలిసింది. ఈ నెల 31వ తేదీన ఆమె పదవీ విరమణ పొందనున్నారు. రెండు రోజుల ముందు విజిలెన్స్ విచారణ జరపడం, విజిలెన్స్ విచారణ జరుపుతున్న సమయంలోనే ఆమెకు హెడ్డాఫీస్‌లో పదవీ విరమణ వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేయడం, అనంతరం వెంటనే హెడ్డాఫీస్‌లోని విజిలెన్స్ కార్యాలయానికి తరలించి విచారించినట్లు తెలిసింది. సీఎంవో పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అనేక అవినీతి, ఆరోపనలు వచ్చినప్పటికీ పదవీ విరమణకు రెండు రోజుల ముందే విజిలెన్స్ విచారణ చేయడం కంటి తుడుపు చర్య అని, ఇది విజిలెన్స్ వైఫల్యానికి నిదర్శనమని కార్మికులు, కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నారు.

# బంజారా జాతి భాషాను రాజ్యాగంలో 8వ షెడ్యూల్ లో చేర్చడం పట్ల హర్షం

**- సీఎం, మంత్రుల చిత్రపటాలకు పలాభిషేకం..**



**పాల్వంచ టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:**

గోరు బోలి బంజారా జాతి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం పట్ల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవీలాల్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహంతోపాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భట్టు మురళి, రాము నాయక్, ఉపేందర్ నాయక్, రమేష్ నాయక్, బాలాజీ నాయక్, శంకర్, కిషన్, యోగి, నందిని, అనిల్, దేవా, బాలు నాయక్, సుమన్ నాయక్, యం.డి.మంజూర్, రవి గౌడ్, సోమయ్య, పెంకి శ్రీను, సాంబయ్య, నాగేశ్వరరావు, విజయ్, గంధం నరసింహారావు, బాషా, రాములు నాయక్, కుశ నాయక్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ పరీక్షల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త :**



సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బిటెక్ నాలుగవ సంవత్సరం మొదటి సెమిస్టరు పరీక్షా ఫలితాలు లో శనివారం జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ(జేఎన్‌టియు) హైదరాబాద్ వారు ప్రకటించిన పరీక్షల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచి కళాశాల ఘనతను పునరావృతం చేసారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి పత్రికలకు శనివారం తెలియజేసారు. బ్రాంచీల వారీగా విద్యార్థులు సాధించిన ఫలితాలు ట్రిపుల్‌ఈలో వాడవల్లి అనూష, నిమ్మటూరి హేమమాళ వికా, మెకానికల్ ఇంజనీరింగ్‌లో దేవత మోక్షిత్, క్రరీ శామ్యూల్, ఈసిఈలో రిమ్మనపూడి చైత్రిక, షేక్ కరిష్మా, తాళ్ల వేణు, గోనెల స్వాతి, కొత్తూరు చంద్రిక, ఊకే భవాని సియస్‌సిలో క్షత్రియ హేమంత్ సింగ్, పానుగంటి అభినయ, చల్లపల్లి కావ్య సియస్‌యంలో సయ్యద్ రుమానాతహ్రీన్, కడెం నవ్య, దాసరి ఆకాంక్ష, వంకదారు కీర్తి సెమిస్టర్ గ్రేడ్ పాయింట్ అవేరేజ్(ఎస్‌జిపిఏ)తో బ్రాంచీల వారీగా విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలు సాగించారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాధికులు, హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ అధినేత, రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద వర్చువల్‌గా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, తల్లీదండ్రులు మరియు విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినందనీయమని చెప్పారు. కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. జవహర్ లాల్ నెహ్రు టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలో మంచి అకాడమిక్ ఎక్సలెన్స్‌ను సాధించే బహుకొద్ది కళాశాలల్లో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల అని చెప్పారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పాముల శేఖర్ బాబు మాట్లాడుతూ.. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. అన్నిఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు మొదలగువారు విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు.

## నేరాలు-దారుణాలు

# గంజాయి పట్టివేత

**-ఇద్దరు వ్యక్తులు అరెస్టు**

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**



మణుగూరు హనుమాన్‌టెంపుల్‌వద్ద గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసి వారి వద్ద నుంచి 5కేజీ గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్ శనివారం తెలిపారు. మణుగూరు ఇన్‌చార్జి ఎస్సై రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి స్థానిక హనుమాన్‌టెంపుల్ క్రాస్‌రోడ్డు వద్ద వాహనతనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ద్విచక్రవాహనంపై అశ్వాపురం వైపు నుంచి మణుగూరుకు వస్తున్న ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేయగా వారివద్ద 5కేజీల నిషేదిత గంజాయి పట్టుబడిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సీలేరు ప్రాంతం నాగలూరుకు చెందిన త్రిమూర్తులు అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలుచేసి హైదరాబాద్ తదితర ప్రాంతాల్లో విద్యార్థులు, ఇతరులకు విక్రయించేందుకు వెళుతున్నట్లు విచారణలో తేలిందని, ఈ కేసులో పట్టుబడిన సూర్యపేట జిల్లా నేరేడుచర్లకు చెందిన భీమిశెట్టి మహేష్, హదరాబాద్ ఘట్కేసర్‌కు చెందిన షేక్ ఊమర్‌లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు, పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.లక్ష ఉంటుందని ఆయన తెలిపారు.

# అదుపు తప్పి ఇసుక లారీ బోల్తా

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలంలోని సీతానగరం గ్రామ శివారులో శనివారం రాత్రి అదుపుతప్పి ఒక ఇసుక లారీ బోల్తా పడింది. చర్ల వైపు నుంచి భద్రాచలం వైపు ఇసుక లోడ్‌తో వస్తున్న లారీ అదుపు తప్పడంతో పక్కన ఉన్న గుంతలో పడింది. ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి.

# కాషాయ ద్వజాలు పంపిణీ

**ములకలపల్లి, మార్చి 29 ప్రభాతవార్త:**



తెలుగు సంవత్సరాది ఉగాది పురష్కరించుకొని ములకలపల్లి ప్రఖండ ఆధ్వర్యంలో మండల కేంద్రం ములకలపల్లిలో కాషాయ ద్వజాలు పంపిణీ చేశారు. శనివారం ఇంటింటికి తిరిగి జై శ్రీరామ్ నినాదాలతో కాషాయ ద్వజాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ మండల ఉపాధ్యక్షులు పద్దం నర్సింహారావు, పరిషత్ జిల్లా సామాజిక సమరసత ప్రముఖ్ పువాల శ్రీనివాసరావు, గొడ్డ రాజుతో పాటు పలువురు హిందు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం....!

-40 మంది కవులతో మనోరంజకంగా సాగిన కవి సమ్మేళనం

-మాగంటి సూర్యం స్ఫూర్తితో కళలను కళాకారులను ప్రోత్సహిస్తున్నాం

-లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో.డైరెక్టర్ సాయి సూర్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంశ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు కలలు కళాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో శ్రీ మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన కవి గాయక సమ్మేళనం మనోరంజకంగా కొనసాగింది. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కవి గాయక సమ్మేళన కార్యక్రమానికి సుమారు 40 మంది కవులు కళాకారులు హాజరై ఉగాది యొక్క ప్రత్యేకతను తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కవితలను తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలియపరిచే పద్యాలను పాడి అర్థాలను వివరించి తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు నామ సంవత్సర ప్రత్యేకతను ఉగాదికి ఉన్న విశిష్టతను తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు అధ్యక్షత వహించగా విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు తిప్పన సిద్దులు, ప్రముఖ



కవయిత్రి చిట్టి లలితలు మాట్లాడుతూ .. మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వారు ఇటువంటి కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా జీవితంలో ఉగాది రుచులదిరిగానే సంతోషాలు సుఖాలు, కష్టాలు, దుఃఖాలు, సమపాలనలో ఉంటాయని తెలియపరచటమే ఉగాది యొక్క ప్రత్యేకత అని అన్నారు. మాగంటి సూర్యం జీవించిన కాలంలో కళాకారులను కవులను అనేక సందర్భాలలో ప్రోత్సహిస్తూ సాహితీ స్రవంతి మాగంటి కళాపీఠం లతోపాటు భద్రాద్రి కళావేదికలను ప్రోత్సహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను తెలిసే విధంగా ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన కవులు కళాకారులు వివిధ అంశాలపై తమ కవితలను పాటలను వినిపించగా హాజరైన కవులందరినీ మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పామరాజు తిరుమలరావు కవి ప్రసాద్ ఎర్రంశెట్టి పూర్ణిమ తదితర కవులు కళాకారులు పాల్గొన్నారు.

-మాగంటి సూర్యం స్ఫూర్తితో తెలుగు కళా రంగ అభివృద్ధికి కృషి చేస్తాం

-మాగంటి సాయి సూర్య

కలల అన్న, కళాకారులు అన్న మాగంటి సూర్యంకు అమితమైన ప్రేమ అనురాగాలు ఉండేవి కళాకారులను ప్రోత్సహించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో అనేక కళా సమ్మేళనాలు ఇష్ట గోష్టిలు కవితా చర్చ కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించేవారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత కళాకారులను వెలుగులోకి తీసుకువచ్చి వారి ప్రతిభను ప్రపంచానికి తెలిసేలాగా మాగంటి సూర్యం కృషి చేశారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి కళాకారులను కవులను భద్రాచలం తీసుకువచ్చి వారి ప్రతిభను ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేయడంలో మాగంటి సూర్యం కృషి మరువలేనిది. మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో అనేక రకాల కళాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలుగు నామ సంవత్సరం యొక్క ప్రత్యేకతను ఉగాది వంటి తెలుగు సంవత్సరాది విశిష్టతను నేటితరం వారికి తెలిసేందుకు ఇటువంటి కవి సమ్మేళనాలు ఉపయోగపడతాయన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. సుమారు 40 మంది కవులు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉగాది యొక్క విశిష్టతను తెలియజేశారు. భవిష్యత్తులో మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో మరిన్ని కళా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము.




## విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలంను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ .. క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని, తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితుల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

## కలెక్టర్ స్పందించి బిల్డింగ్ పడిపోయిన ఘటనపై బాధ్యులను శిక్షించాలి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలో ఆరు అంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవుటకు కారణమైన బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించాలని, కార్మికుల కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీడిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్‌ను మునిగేలా శివ ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రంగారెడ్డి,టీయూసీఐ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కె.కల్పన మాట్లాడుతూ .. భద్రాచలం పట్టణంలో మార్చి 26న ఆరు అంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో ఇద్దరు భవన నిర్మాణ కార్మిక మేస్త్రీలు ఉపేందర్, కామేశ్వరరావు మృతి చెందారని, ఇది బాధాకరమైన విషయం భద్రాచలం షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున బహుళ అంతస్తుల భవనలు నిర్మించుట చట్ట విరుద్ధం అని వారన్నారు. ఈ ఘటనకు కారణమైన కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, స్థానికుల అనుమానం ప్రకారం ఇంకా మృతులు ఉన్నారని చెబుతున్నందున శిథిలాలను పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని, బిల్డింగ్ ఓనర్ పై అక్రమ చర్యలు , ఆయన సంపాదనపై కూడా సిబి సిఐడి విచారణ జరిపించాలని, లేనియెడల ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఎద్దులాపురం గోపాలరావు, టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు, పెద్ద బోయిన సతీష్,టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునిగేల శివ ప్రశాంత్ పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు, సోంపల్లి అయోధ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు, తనగపూడి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమ బహుళ అంతస్తుల భవనాలపై జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్‌కు ఆదివాసి సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) నాయకులు,ఆదివాసి అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భద్రాచలం పట్టణంలోని ఎలాంటి అనుమతులు లేకుండా, ఏజెన్సీ చట్టాలను అతిక్రమించి కొంతమంది వలస గిరిజనేతర వ్యక్తులు వ్యాపారాల నిమిత్తం 6,7 బహుళ అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారని, కొన్ని నిర్మించి ఉన్నారని, వాటిని కుల్చివేయాలని,భద్రాచలం పట్టణంలోని గిరిజనేతరులు నిర్మించే గృహాలకు అనుమతులు మంజూరు చేసే సమయంలో రెగ్యులేషన్ 1/70 నిభందనలకు లోబడి మాత్రమే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఈ నెల 26న భద్రాచలం పట్టణంలో 6 అంతస్తుల భవనం కూలిన సంఘటనకు సంబంధించి సదరు యజమాని శ్రీపతి శ్రీనివాస్, సహకరించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులకు సంబంధించి ఇప్పటి వరకు అనేక సార్లు వ్రాతపూర్వకంగా ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా వారిని సహకరించిన సంబంధిత రెవిన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆ వినతిపత్రంలో పేర్కొన్నట్లు వివరించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ కచ్చితంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో జూపూర్ కృత్రిమకాళ్ళు, వీల్‌చైర్‌లు పంపిణీ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఏకం యూఎస్ఏ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వాసవి ఆర్యవైశ్యకళ్యాణ మండపం నందు 50 మంది వ్యక్తులకు కృత్రిమ కాళ్ళు, 10 వీల్‌చైర్స్ అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు రోటరీ క్లబ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## పూజారి సూర్యచంద్రరావును పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పూజారి సూర్యచంద్ర రావు తండ్రి పూజారి వీరభద్ర రావు మరణించారు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వీరభద్రరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి ప్రవిత ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. సూర్యచంద్రరావును పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవం

సారపాక మార్చి ,30,ప్రభాతవార్త:



43వ టిడిపి ఆవిర్భావ దినోత్సవాన్ని టిడిపి మండల పార్టీ, ఐటిసి భద్రాచలం టిఎన్‌టీయూసి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి పార్టీ జెండాను ఎగుర వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఎన్టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఐటిసి టిఎన్టియూసి అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు తాళ్లూరి జగదీశ్వర్ రావులు మాట్లాడుతూ టిడిపి పార్టీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉందని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు గల్లా నాగభూషయ్య, చావ మహేశ్వరరావు, మైనార్టీ నాయకులు అజీజ్, కంచేటి వెంకటేశ్వర్రావు, కాకర్ల సత్యనారాయణ, తెలుగు యువత అధ్యక్షులు నెట్టెం భాస్కర్, ఐటిసి టిఎన్టియూసి వర్కింగ్ ప్రెసిడెంట్ కరి రాజేంద్ర ప్రసాద్, కార్యవర్గ సభ్యులు చావ రవి, డివి సుబ్బారావు, పిడుగు కొండలరావు, పోటు నరేష్, కుందేటి శ్రీనివాస్, సాయిబాబు, టిడిపి నాయకులు నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ 43వ ఆవిర్భావ వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా లక్ష్మీనగరం సెంటర్ లో సీనియర్ నాయకులు తాళ్ళూరి వీర్రాజు పతాక అవిష్కరణచేశారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ విశిష్టతను,ఉద్దేశ్యాన్ని, సాధించిన విజయాలను, పడ్డ కష్టాలను వివరించారు. ఈకార్యక్రమంలో నల్లూరి వీర్రాజు స్వీట్స్ పంచారు..జీరి సత్యనారాయణ,, కెల్లావేణు, అప్పిరెడ్డి, గుడ్లశ్రీను, అంజిబాబు, గణిరెడ్డి, శరత్, రాము, సాయి, పాల్రప్రసాద్, కుర్సం లక్ష్మయ్య, సుత్తి రామకృష్ణ, గోసుల ప్రవీణ్, ఎడారి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గోర్ బోలి (లంబాడా) భాషను అసెంబ్లీలో ఆమోదం తెలపడం పట్ల హర్షం



**కొత్తగూడెం టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:**

గోర్ బోలి (లంబాడా) భాషను 8వ షెడ్యూల్లో చేర్చే తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలపడం పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్హెచ్పీఎస్ నాయకులు హర్షంచేశారు. తెలంగాణ ప్రభుత్వానికి, ఏఐసీసీ ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్,ట్రైకార్ కార్ చైర్మన్, ఎల్హెచ్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బెల్లయ్య నాయక్కు ధన్యవాదాలు తెలియజేశారు. గోర్ బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని గౌరవం – తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం పట్ల గత 30 సంవత్సరాలు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ట్రైకార్ కార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ సారథ్యంలో అనేక ఉద్యమాల అనంతరం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి జూపల్లి కృష్ణారావుకు, అందుకోసం ప్రత్యేక చొరవ తీసుకున్న డాక్టర్ బెల్లయ్య నాయక్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమేష్నాయక్, ఎల్హెచ్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ నాయక్, తిరుపతి నాయక్, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్, రవి నాయక్ ప్రవీణ్ నాయక్, భాస్కర్ నాయక్ శివ నాయక్ రాధాకృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల చిరకాల వాంఛ నెరవేరుస్తా..

- 10ఎకరాల 18గుంటలకు రక్షణ కల్పిస్తా ..
- ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం..
- రిపోర్టర్ల ఐక్యత చూస్తుంటే నా జర్నలిస్టు రోజులు గుర్తుకు వస్తున్నాయి ..
- దీక్ష శిబిరాన్ని సందర్శించి , దీక్షను విరమిపజేసిన ఎంఎల్ఏ కూనంనేని

**కొత్తగూడెం టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:**





జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా వుంటానని, వారి చిరకాల వాంఛ ఇంటి స్థలం ఇప్పించేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ కూనంనేని సాంభశివరావు అన్నారు. శనివారం గంగా బిసన్ బస్తీలో గత పది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఉద్యమాలకు తాను వ్యతిరేకం కాదు అని, ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేసారు. జర్నలిస్టు చేస్తున్న దీక్ష ఐక్యతను తీసుకు వచ్చిందని , ప్రభుత్వం జర్నలిస్టు లకు ఇవ్వాలని అనుకున్న 10ఎకరాల 18గుంటల భూమికి చుట్టూ ఫెన్సింగ్ వేయించి బోర్డు పెట్టించే పని చేపడతానని, ఆ తర్వాత భూమి జర్నలిస్టు లకు ఎలా పంపిణి చేయాలనే అంశం పై కలెక్టర్ , యూనియన్ లకు అతీతంగా కూర్చొని మాట్లాడి నిర్ణయం తీసుకుందామని చెప్పారు. అనంతరం జర్నలిస్టులకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులతో మాట్లాడుతూ మీలోని ఐక్యత , ఇలా అందరూ ఒకదగ్గర చేరడం చూస్తుంటే తనకు నా జర్నలిస్టు గా పని చేసిన రోజులు గుర్తుకు వస్తున్నాయని చెప్పి గత స్మృతులను పంచుకున్నారు. ఆ రోజుల్లో ఐదారుగురు మాత్రమే వుండేవాల్లమని సమాజం , ప్రజల సమస్యల పై ఎప్పుడు చర్చించేవారమని తెలిపారు. ఇలాగే ఐక్యత కొనసాగాలని, భవిష్యత్ లో మీ అందరికీ ఇంటి స్థలం ఇచ్చి మీ కోరిక నెరవేర్చుతనని జర్నలిస్టులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, సీనియర్ పాత్రికేయులు జనుమాల రమేష్, టీవీ నాగాచారి , కల్లోజి శ్రీనివాస్, డీవీ, రవీందర్, రవి, తారక్, వీరు, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా నుండి మొదలైన ప్రస్థానం

- డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్లు
- సింగరేణి పాలిటెక్నిక్ విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలి

**కొత్తగూడెం, మార్చి 29 – ప్రభాతవార్త:**



సింగరేణి పాలిటెక్నిక్ విద్యా సౌకర్యాలను వినియోగించుకోవాలని సింగరేణి డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో తన జీవన ప్రస్థానాన్ని పంచుకున్నారు. తాను తన విద్యా జీవితాన్ని మైనింగ్ ఇంజనీరింగ్లో డిప్లొమాతో ప్రారంభించి, ఆ తర్వాత ఏఎంఐఇ (ఏఎంఐఈ) పూర్తి చేసినట్లు వివరించారు. ప్రస్తుతం పీజీ డిప్లొమా ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ను కూడా అభ్యసిస్తున్నట్లు తెలిపారు. ఈ స్థాయికి చేరుకోవడంలో తన కృషి, అంకితభావం కీలకమని ఆయన అన్నారు.తన ప్రసంగంలో ఆయన విద్యార్థులకు కీలక సందేశం ఇచ్చారు. డిప్లొమా ఇంజనీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రాధాన్యత ఇవ్వకూడదని సూచించారు. డిప్లొమా పూర్తయ్యే సమయానికి విద్యార్థుల వయస్సు గరిష్టంగా 18 సంవత్సరాలు మాత్రమే ఉంటుందని, కనీసం 25 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆయన సలహా ఇచ్చారు. తన చదువు రోజుల్లో ఎస్సీ పాలిటెక్నిక్లో ఇప్పటి వంటి సౌకర్యాలు లేవని, కంప్యూటర్లు, డిజిటల్ లైబ్రరీ, క్రీడా సౌకర్యాలు అందుబాటులో లేవని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు ఈ కళాశాలలో అందుబాటులో ఉన్న అత్యాధునిక సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, కేవలం కొద్ది శాతం మంది విద్యార్థులు మాత్రమే కాకుండా అందరూ సమిష్టిగా విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాటలను బలపరిచే విధంగా కొన్ని సూచనలు కూడా ఇక్కడ జోడించడం జరిగింది:విద్యార్థులు తమ సమయాన్ని సద్వినియోగం చేసుకుని, డిజిటల్ లైబ్రరీని ఉపయోగించి తాజా సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యయనం చేయాలి.క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి.ఉన్నత విద్య కోసం ప్రణాళికలు వేసుకుని, స్కాలర్షిప్లు, ఇంటర్న్షిప్ల వంటి అవకాశాలను అన్వేషించాలి.సాంకేతిక నైపుణ్యాలతో పాటు కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలి.ఈ వార్షికోత్సవ వేడుకలు విద్యార్థులకు ప్రేరణ కలిగించే వేదికగా నిలిచాయి. ఎస్సీ పాలిటెక్నిక్ యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు అభినందనలు అందుకుంది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


**కొత్తగూడెం, మార్చి 29 – ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని, అందరూ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైం, మార్చి 29 – ప్రభాతవార్త:**



జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా ప్రజల జీవితాలు ఉగాది పచ్చడిలా షడ్రుచులతో నిండాలని,ప్రతి ఒక్కరూ ఈ తెలుగు నూతన సంవత్సర ఆరంభాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## కొత్తగూడెం ఈద్గాలో ఈద్ఉల్ఫితర్ నమాజ్

**కొత్తగూడెం, మార్చి 29 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఈద్గాలో ఈద్ఉల్ఫితర్ నమాజ్ ఉదయం 8.30 నిమిషాలకు నిర్ణయించిన కొత్తగూడెం ఈద్గాకమిటీ.ముస్లిం సోదరులు గమనించగలరు తమ తమ జానిమాజ్ లు తీసుకుని రాగలరని విజ్ఞప్తి ఉదయం నుంచి తీవ్ర ఎండ వేడి అధిక ఉష్ణోగ్రత కారణంగా కొత్తగూడెం ఈద్గాలో ఈద్ఉల్ఫితర్ నమాజ్ ఉదయం 8.30 నిమిషాలకు ఈద్గా కమిటీ వారు నిర్ణయించడం జరిగింది కావున ముస్లిం సోదరులు ఈద్గాకి నమాజు సమయం కంటే ముందు రాగలరు. ఇట్లు కొత్తగూడెం ఈద్గా కమిటీ..ఈ సమావేశ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి గారితో అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ యజ్దని, ఉపాధ్యక్షులు ఎండి. గౌస్ మోహినుద్దీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అమీర్, కోశాధికారి మహమ్మద్ యూసుఫ్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ అన్వర్ అలీ ఈద్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో అమలు గాని హామీలు

**- పీఎం నరేంద్ర మోడీతో మాట్లాడి సమస్యల అమలకు కృషి: ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ**

**- మూడు వేల మందితో భారీ సమావేశం ఏర్పాటు చేసిన మద్దిశెట్టి**

**- రాష్ట్రంలో పేదలకు ఇల్లు వచ్చేంతవరకు పోరాటం చేస్తా: బిజెపి బిజెఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు**

చంద్రుగొండ , ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా కాలం వెల్లదీస్తుందని ఎన్సిపి జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ విమర్శించారు. శనివారం చంద్రుగొండ మండలం దామరచర్ల ఎస్ఆర్ గార్డెన్ లో బిజెపి బిజెఎంసి రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు ఏర్పాటు చేసిన భారీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానంగా ఇల్లులేని పేదలకు గృహ నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో పీఎం నరేంద్ర మోడీ దృష్టికి తీసుకువెళ్లి పేద ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని అన్నారు. మహారాష్ట్రలో అమలు మహిళలకు ఆసరాగా రూ 2100 లు అందిస్తున్నట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్నారా అని మహిళలను ప్రశ్నించారు. ప్రజలు హామీల అమలకు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని మౌలిక సదుపాయాలు అందటం లేదని విమర్శించారు.



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ పొత్తుతో రాష్ట్రంలో ఎన్సీపీ పార్టీ పోటీ చేస్తుందని దీనికి యువకులు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో రైతులకు అన్ని రకాలుగా ఆర్థికంగా సహకారం అందిస్తున్నట్లుగా రాష్ట్రంలో రైతులను ఏ విధంగానూ ఆదుకోవడం లేదని అన్నారు. రాష్ట్రంలో గిరిజన పూజారులకు వారి దేవాలయాల్లో 2000 మందికి ధూప దీప నైవేద్యం కింద పదివేల రూపాయలు ఇచ్చేందుకు 43 జీవో ప్రకారం హామీ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిందన్నారు.

### హామీలు నిలబెట్టుకున్న తర్వాతే పదవులు స్వీకరిస్తా: మద్దిశెట్టి

ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ మద్దిశెట్టి సామేలును ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమిస్తున్నట్లుగా తెలిపిన వెంటనే తాను రాష్ట్ర ప్రజలకు ఇల్లు, రోడ్ల నిర్మాణం, డ్రైనేజీల నిర్మాణం ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుంచి తమ ద్వారా నిధులు మంజూరైన అప్పుడే పదవులను స్వీకరిస్తానని వేలాదిమంది హాజరైన సమావేశంలో ఆయన చెప్పారు. తనకు పదవులు ముఖ్యం కాదని తనపై నమ్మకం పెట్టుకున్న పేద ప్రజల ఆశలు వారి నమ్మకాలను నెరవేర్చటమే తన లక్ష్యం అన్నారు. తాను న్యాయపోరాటం చేస్తున్నానని అదిరింపులకు బెదిరింపులకు భయపడేది లేదని తాను తప్పు చేస్తే నిలదీయండి అని తెలియజేశారు. తొలుత రింగ్ రోడ్డు నుండి ఎన్సీపీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ జాతీయ సెక్రెటరీ ఎస్ పవార్ తదితర ముఖ్య నాయకులను భారీ ర్యాలీతో సమావేశ మందిరానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ రాష్ట్ర ఇంచార్జ్ పీకే నరేష్ కుమార్ ,సునీల్ జాదవ్, వివిధ మండలాల నాయకులు ఐలయ్య, సీతాకుమారి, రాందాస్, కుంజా నాగేంద్రబాబు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# సమస్త మానవాళి సమానత్వంతో జీవించాలి

**- విద్వేశాలు దేశ పురోగతికి, సమాజ గమనానికి విఘాతం...**

**- మహ్మద్ ప్రవక్త భోదనలు ప్రపంచ మానవాళికి అనుచరనీయం...**

**- ఇఫ్తారన విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని**

పాల్వంచ టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:




సమస్త మానవాళి సమానత్వంతో జీవించాలని, విద్వేశాలు దేశ పురోగతికి, సమాజ గమనానికి విఘాతం అని, మహ్మద్ ప్రవక్త భోదనలు ప్రపంచ మానవాళికి అనుచరనీయమని, రంజాన్ ఉత్సవాల్లో పేదలను భాగస్వామ్యం చేయాలని, మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అనార్నరు. ప్రజల మధ్య ఐక్యత భావం ఇఫ్తార్ విందులు పెంచుతున్నాయని, సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసమని చెప్పారు. పాల్వంచ డీఎస్పీ సతీష్, తహసీల్దార్ వివేక్, జిల్లా మైనార్టీ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొత్వాల శ్రీనివాస, నాగసీతారాములు, సీపీఐ రాష్ట్ర నాయకులు ముత్యాల విశ్వనాథం, నారాటి ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి గౌస్, ఖుర్షిద్, ఫయాజ్ ముత్తు జాలి, కృషి, అస్లాం, రషీద్, రెహమాన్, గౌస్ సీపీఐ కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండా వెంకన్న, బండి నాగేశ్వరావు, ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పాల్వంచ ప్రముఖులు డాక్టర్ సూర్యదేవర రామ్మోహన్రావు, డాక్టర్ సుధాకర్, కొత్త వెంకటేశ్వర్లు ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలి: కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:

హిందూ, ముస్లిం, క్రైస్తవ సోదరులందరూ కులమతలకతీతంగా స్నేహభావంతో మెలగాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచలోని ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్ధనల కార్యక్రమానికి ముస్లిం కమిటీ కొత్వాలను ఆహ్వానించారు. శనివారం పాత పాల్వంచలోని కొత్వాల స్వగృహంలో మజీద్ ఎ మొహ్మదీయ మజీద్ కమిటీ ఆధ్వర్యంలో కొత్వాలను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో జీవనం సాగించాలన్నారు. మానవత్వంతో మెలుగుతూ తోటి వారికి సహాయ పడినప్పుడే భగవంతుని సాక్షాత్కారం లభిస్తుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో పాత పాల్వంచ మజీద్ కమిటీ సభ్యులు షేక్ జానిమియా, షేక్ ఖాజామియా,



ఇమామ్, షేక్ రహీమ్, షేక్ గుంషావలి, షేక్ యాకుబ్, షేక్ బాబుమియా, షేక్ ఖాజా, షేక్ కరీం, ఖయ్యుమ్, తదితరులు పాల్గొన్నారు.




# ఉగాది ఉత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ

పాల్వంచ టౌన్, మార్చి 29 – ప్రభాతవార్త:




పాల్వంచ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈవారం నుండి ప్రారంభం కానున్న ఉగాది ఉత్సవాలకు పాల్వంచ ప్రజలు, కళాకారులు, కళాభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాల్వంచ కళా పరిషత్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు, అధ్యక్షుడు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు కోరారు. శనివారం వేణుగోపాల్ థియేటర్ ప్రాంగణంలో ఉగాది ఉత్సవాలకు ముస్తాబవుతున్న కళా ప్రాంగణాన్ని కళా పరిషత్ బృందం పరిశీలించింది. అనంతరం ఉగాది ఉత్సవాల బ్రోచర్ను మంతపురి రాజు గౌడ్, డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నవల రచయిత సిరంశెట్టి కాంతారావు, ప్రముఖ వ్యాఖ్యాత నరసింహకుమార్, ఉపాధ్యక్షుడు డాక్టర్ నామ బుచ్చయ్య, కమిటీ సభ్యులు రావి మోహనరావు, సందీప్, అబ్బురం రామకృష్ణ, ముగిది శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధారాలతోనే స్థలానికి చట్టబద్ధత ఉంది

**- స్థలం జోలికి వస్తే ఊరుకోం : ఆదివాసి సంఘాలు**

**- అఖిలపక్షం కాదు ఏకపక్షంగా వ్యవహరించారు**

ఆళ్లపల్లి మార్చి 29 ప్రభాతవార్త :

మండలం కేంద్రంలో ప్రధాన సెంటర్లో రహదారి అక్రమణ పై చిలికి చిలికి గాలి వాన లాగా మారింది అన్ని పార్టీలలో వాళ్లతో అఖిలపక్షం ఏర్పాటు చేసుకొని ప్రధాన రహదారి పురాతన రోడ్డు అక్రమణ పై శనివారం ఏర్పాటు సమావేశం చేయగా సమస్యలు సాలు కాకపోవడంతోపాటు ఆదివాసి సంఘాలు వచ్చినప్పటికీ మాకు సమాచారం ఇవ్వలేదని తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య రాష్ట్ర నాయకులు కొడెం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పూనెం కమల ఆదివాసి మహిళ రోడ్డు అక్రమణ అనే స్థలం పూణే కమల అనే పేరు మీద మండల అధికారుల మ్యాప్ సర్వే ఆధారలతో అ స్థలానికి పట్టా ఉందని ఆ స్థలానికి చట్ట బద్ధత ఉందని మా ఆదివాసి మహిళా స్థలం జోలికొస్తే మేము ఊరుకోమని మండల వ్యాప్తంగా అఖిలపక్షంగా ఏర్పాటు అయినా పార్టీలన్నీ ఏకపక్షంగానే మాట్లాడారని సమస్య సాలు చేయడానికి తుడుం దెబ్బ ఆదివాసి సంఘం మేము వస్తే మమ్మల్ని పట్టించుకునే వారు లేరని కనీసం అక్కడ జరుగుతున్న సమస్య గురించి సమాచారం కూడా ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.మా ఆదివాసి మహిళ కమలకు ఉన్న స్థలం ప్రభుత్వ స్థలం కాదని అన్ని ఆధారాలతో చట్టబద్ధలతో మ్యాప్ లతో ఆధారాలతో ఉన్నదని ఆ స్థలం జోలికి ఎవరైనా వస్తే మేము చట్టబద్ధత నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరికలుగా మేము తెలియజేస్తున్నామని వారు అన్నారు. దానిపై ఎంతవరికైనా పోరాటానికైనా సిద్ధమని వారన్నారు. కానీ ఒక ఆకలిపక్షం మే కాకుండా సమస్యను పరిష్కరించాలంటే మా తుడుం దెబ్బ సంఘానికి తెలియజేయాలని అందరు సమక్షంలోనే రహదారి సమస్యను పరిష్కరించే విధంగా జరుగుతుందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.



# పరస్పర బదిలీలతో 1252 మంది టీచర్లకు మేలు

**- త్వరలోనే పెండింగ్ స్పౌజ్ బదిలీ ఉత్తర్వులు**

**- పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి**

మధిర మార్చి 29 ప్రభాతవార్త :

రాష్ట్రంలో 317 జి.ఓ తో ఇతర ప్రాంతాలకు బదిలీ అయి ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న సుమారు 1200 పైగా ఉపాధ్యాయులకు మ్యూచువల్ (పరస్పర) బదిలీలు కు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం అనుమతిని ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని పి ఆర్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మ్యూచువల్ బదిలీలు ఆలస్యం అవుతున్న తరుణంలో గతవారం రోజుల్లోనే శిళిగిగే లీలిది శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గుండు.లక్ష్మణ్, పులగం దామోదర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు వేము నరేంద్రరెడ్డి ని రెండు సార్లు కలిసి బదిలీ ఫైల్ త్వరగా కదిలేలా కృషి చేసినట్లు తెలిపారు. ఎట్టికెలకు బదిలీ ఉత్తర్వులు వెలువడేలా చేశారని బ్రహ్మారెడ్డి పేర్కొన్నారు. పరస్పర బదిలీలకు దరఖాస్తు పెట్టుకున్న వారిలో కొంతమంది ఈ నెల 31న ఉద్యోగ విరమణ చేస్తుండటంతో వారందరూ ఎంతో ఆందోళనకు గురి అయ్యారని శిళిగిగే నాయకుల కృషితో శుక్రవారం రాత్రి బదిలీ ఉత్తర్వులు రావడం హర్షించదగిన పరిణామం అన్నారు. ఈ బదిలీలతో 1252 మంది



ఉపాధ్యాయులకు మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న స్పౌజ్ బదిలీ ఉత్తర్వులు కూడా త్వరలోనే రాబోతున్నాయని తెలిపారు. మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్ నాయకులు సిహెచ్ వి. రవికుమార్ ,పిల్లి. నరసింహారావు,, కే.శాంత బాబు, ఎల్. అప్పారావు, ఎండి. జమీర్,మల్లెల. శ్రీనివాస్, తెల్ల మేకల. శ్రీనివాసరావు , పీడిపి జ్యోతి, టి.అనసూయ, బాబు రాజా, చెడే సతీష్ , అజయ్ కుమార్, డి. శ్యామలరావు , ఎం.నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో పునర్ వైభవానికి త్వరలో ప్రణాళికలు

**- తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవంలో తెదేపా రాష్ట్ర నాయకులు శేఖర్ బాబు**

మధిర మార్చి 29 ప్రభాతవార్త :

త్వరలో నిర్వహించబోయే మహానాడు అనంతరం తెలంగాణలో పార్టీ అవసరమైన ప్రణాళికలను చేసే అవకాశం ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బాధ్యులు శేఖర్ బాబు, జిల్లా బాధ్యులు మల్లాది హనుమంతరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మధిర నియోజకవర్గ కేంద్రంలో జిల్లా బాధ్యులు మల్లాది హనుమంతరావు నేతృత్వంలో వాడవాడనా గ్రామ గ్రామాన పార్టీ పతాకవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు అర్పించిన అనంతరం పార్టీ పతాకాన్ని శేఖర్ బాబు ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం, అభివృద్ధి, సంక్షేమం పునాదులపై తెలుగుదేశం పార్టీ అవిర్భవించిందని అన్నారు. తెలంగాణ లో పూర్తి స్థాయిలో బలోపేతం చెందుతామని, అన్నారు. మల్లాది హనుమంతరావు మాట్లాడుతూ, మే నెలలో జరగబోయే మహానాడు తర్వాత తెలంగాణ లో స్పష్టమైన రాజకీయ కార్యాచరణ ప్రణాళికతో తెలుగుదేశం పార్టీ ప్రజల ముందుకు వస్తుందని, పార్టీకి చెందిన కేంద్ర మంత్రులతో రాష్ట్ర నాయకత్వం సమన్వయపరుకుని



పార్టీని బలోపేతం చేసే దిశగా తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ఆలోచన చేస్తున్నారని తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు మార్నీడి పుల్లారావు, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, వంగాల రామకోటి, చావా శివాజి, గద్దల ప్రకాశరావు,వాసిరెడ్డి నాగేశ్వరరావు పాశం రామనాథం మేడా వెంకటేశ్వరరావు, వేల్పుల కొండ, యడవల్లి నాగభూషణం, చేకూరి లీలాప్రసాద్, యలమంచిలి శివ, వినుకొండ కృష్ణమూర్తి, రాజారెడ్డి, వీరమాచినేని అశోక్, గద్దంమల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# సహజ వాయువు పైప్ లైన్‌ను సంరక్షించటం అందరి బాధ్యత

**- జాగ్రత్తగా వ్యవహరించాలి**

**- అప్రమత్తంగా ఉండాలి**

**- గ్యాస్ లీక్ అయితే తీసుకోవాల్సిన చర్యలపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలి**

**- జిఎం దీపక్ రాయ్, అగ్నిమాపక అధికారి అజయ్**

కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :



భారత ప్రభుత్వ అనుబంధ సంస్థ సహజవాయువు పైప్ లైన్ ను సంరక్షించుట అందరి బాధ్యత అని జిఎం దీపక్ రాయ్, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, సింగరేణి రూరల్ సీఐ బి.



తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయికుమార్ అన్నారు. కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో శనివారం జి ఎస్ పి ఎల్ ఇండియా ట్రాన్స్ కో లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించి న మాక్ డ్రిల్ కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. గ్యాస్ లీక్ అయితే తీసుకోవాల్సి న చర్యలపై క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకం గా రైతులు, గ్రామస్తులకు అవగాహన కల్పించి చైతన్యపరిచారు. పైప్ లైన్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్యాస్ పైప్ లైన్ గల అధికార భూములలో ఏ విధమైన తవ్వకాలు, చెట్లు నాటుట, శాశ్వత కట్టడాలు నిర్మించుట చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి. తారా దేవి, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, నల్లమోతు వెంకట నరసయ్య, ఏఈఓ బి. శ్రీ కన్య, ఏఎన్ఎం లు వెంకటరమణ, ఉష, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, జి ఆర్ జి ఐ టి ఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దార్ పున్నం చందర్

బోనకల్, ప్రభాతవార్త :



మండల తహశీల్దార్ కార్యాలయం నందు ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్ ను స్థానిక తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆవిష్కరించారు. ఈ సంద్బంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో పయనించ కుండా. సేవా కార్యక్రమాల్లో పనిచేయండం చాలా గొప్ప విషయం అని, మండల పరిధి లో మరియు జిల్లా స్థాయి లో వీరు చేస్తున్న సేవలను అభివర్ణించారు.. ముఖ్యం గా ప్రతి నెలా తలసేమియా చిన్నారుల కొరకు మరియు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉండే రోగులకు గర్భిణి స్త్రీల కోసం ఏర్పాటు చేసే రక్త దాన శిబిరాల ను ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేకం గా అభినందించారు.. ఇలా అనేక మందికి సహాయ కారులుగా ఉండాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యకులు ఇరుగు నవీన్, సభ్యులు తగరం రమేష్, కుక్కల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

బోనకల్, ప్రభాతవార్త :

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందని సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, కొమ్మినేని నాగేశ్వరరావు గుడిపూడి వెంకటేశ్వర్లు విమర్శించారు. మండల సిపిఎం రామాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ముదు శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శి సుంకర నరేష్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలకు అణువు గాని వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతూ మాయ మాటలతో మోసం చేస్తుందని విమర్శించారు. గూడు లేని నిరుపేదలకు 16 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద రూ. 2500 ఇంతవరకు అమలుకు నోచుకోలేదని, రెండు లక్షల రుణమాఫీ సగానికి పైగా రైతులకు రుణమాఫీ చేయలేదని విమర్శించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా నిరుపేదలైన ఉపాధి కూలీలకు ఇంకా అందలేదని వీటన్నిటిని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కూడా అమలు చేయాలని ఆందోళన చేయవలసిన పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడటం బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి రమేష్ మాజీ సర్పంచులు ఎడ్లపల్లి రామారావు, కొండ నాగేశ్వరరావు, నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మేకల ఉప్పలయ్య, మేకల రామకృష్ణ, మేకల లక్ష్మీనారాయణ, కొమ్మినేని సైదేశ్వరరావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు ఉగాది...



- షడ్రుచుల సమ్మేళనమే... తెలుగు సంవత్సరం
- నేటి నుంచి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రారంభం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

కొత్తగూడెం, మార్చి 29 – ప్రభాతవార్త:

తెలుగువారి మొదటి పండుగ ఉగాది. అందుకే దీనిని తెలుగు సంవత్సరాది అని పిలుస్తారు. ఈ ఏడాది(2025) ఉగాది పండుగ మార్చి 30న ప్రారంభమైంది. అందుకే ఆ రోజున ఉగాది పచ్చడి తిని దినచర్య మొదలుపెడుతారు. ఉగ.... అంటే నక్షత్ర గమనం లేదా జన్మ... ఆయుష్షు అని అర్థం. వీటికి ఆది ఉగాది. అంటే ప్రపంచంలోని జనుల ఆయుష్షుకు మొదటిరోజు ఉగాది. ఉగస్య ఆది అనేదే ఉగాది. ఇంకొక విధంగా చెప్పాలంటే...యుగం.... అనగా రెండు లేక జంట అని అర్థం. ఉత్తరాయణ, దక్షిణాయణాల ద్వయ సంయుతం యుగం (సంవత్సరం) కాగా ఆ యుగానికి ఆది ఉగాది అయింది. పురాణాలు.. పండితులు తెలిపిన వివరాల ప్రకారం ఉగాది పండుగ ఆంతర్యం గురించి కొన్ని విషయాలను తెలుసుకుందాం...

**– తెలుగు సంవత్సరాది ఉగాది...**

జీవన రాగాన్ని ఆలపించే కోయిల గానాలు, మమతల పరిమళాలు పంచే ప్రసవాలతో ఆహ్లాదకరమైన వాతావరణం. కష్టాల వడగాడ్పులకు చలించక చైత్రంలో తరువుల్లా స్థిరంగా నిలవడమే లక్ష్యం. ..ఒక్కోసారి ఆశల ఆకులు రాలినా మళ్లీ చిగురు తొడుగుతుందనే ధీమా, నవ జీవితానికదే నాంది, మరెన్నో ఉగాదులకు పునాది.చైత్ర మాసంలో ప్రకృతి సప్త వర్ణ శోభితం అవుతుంది. మోడువారిన తనువులు చిగురాకుల చీరలు చుట్టి హోయలుపోతాయి. అంధాకా మూగబోయిన కోకిల గొంతు సవరించుకుని. కిలకిలరాగాలు పలికిస్తుంది. పల్లవాలు సోయగాలు పోతే... మల్లెలు మధుర పరిమళాలు వెదజల్లుతాయి. ఎటు చూసినా ఆనందాలు ఆహ్లాదాలతో హృద్యంగా ఉంటుంది. చైతన మాసాన్ని మధుమాసంగాను పిలుచుకుంటాం. మధువు అంటే తేనె, జీవితం తేనెలా అమృతతుల్యం కావాలనేది ఉగాది పండుగ అంతర్యంపురాణాల ప్రకారం బ్రహ్మదేవుడు ఈ సమస్త చరాచర విశ్వాన్ని చైత్రమాస శుక్లపక్ష పాడ్యమి నాడు ప్రారంభించాడు. అందుకే చైత్ర ఆరంభ దినాన్ని వేడుక చేసుకోవడం ఆనవాయితీ. అబ్బాదౌ నింబకుసుమం శర్కరామ్లఘృతైర్యుతం దక్షితం పూర్వయామే తు తద్వర్షే సౌఖ్యదాయకం శతాయ వజ్రదేహాయ సర్వసంపత్కరాయ చ సర్వారిష్ట వినాశాయ నింబరం దళభక్షణం.

ఉగాది రోజున మన శక్తికి తగ్గట్టుగా పూర్ణ కుంభదానం చేయడం శ్రేష్ఠం. వెండి, రాగి లేదా మట్టి పాత్రను నీళ్లతో నింపుతారు. అందులో గంధం, పూలు, అక్షతలు, మామిడి, వేప, మోదుగ, నేరేడు, అశోక తదితర పత్రాల చిగుళ్ల వేసి పూజిస్తారు. ఆ కుండను గురువులకు కానీ పెద్దలకు కానీ ఇంటి పురోహితుడికి గానీ ఇచ్చి వారి ఆశీస్సులను పొందుతారు.చైత్రే మాసి జగద్బ్రహ్మ ససర్జ ప్రథమేహని శుక్లపక్షే సమగ్రం తు తదా సూర్యోదయే సతి... శ్రీమహావిష్ణువు మత్స్యావతారమెత్తి సోమకాసురుడి నుంచి వేదాలను రక్షించి బ్రహ్మదేవుడికి అంద జేశాడు. ఆ శుభదినమే ఉగాది అనే కథనము ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉగాదిని మత్స్య జయంతిగా వేడుక చేసుకునే ఆచారం ఉంది..

**– ఉగాది నాడు ఏం చెయ్యాలి?**

ఉగాది అంటే ముందుగా గుర్తొచ్చేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనమైన ఆ ప్రసాదం సేవించడం తోపాటు ఆచరించాల్సిన శాస్త్రోక్త విధులున్నాయి. నూతన సంవత్సర కీర్తనాద్యారంభం ప్రతి గృహధ్వజారోహణం నింబ పత్రాశనం వత్సరాది శ్రవణం నవరాత్రారంభః.. నూతన సంవత్సర ఆరంభాన్ని సూచిస్తూ ఉగాది ఆసన్నమయ్యే వేళ భగవత్ కీర్తనలు పాడుకుంటు కాలక్షేపం చెయ్యాలి. ద్వారాలను తోరణాలతో అలంకరించాలి. తీపి, పులుపు, కారం, చేదు, ఉప్పు, వగరు కలగలసిన పచ్చడిని ఆస్వాదించాలి. ఇందులో ఉపయోగించే పదార్థాలన్నీ ఆరోగ్యదాయకమే. ముఖ్యంగా వేపపూత శరీరంలో చేరిన క్రిములను నశింపచేస్తుందని ఆయుర్వేదం చెబుతోంది. జీవితంలో ఎదురయ్యే కష్ట సుఖాలను సమానంగా స్వీకరించాలనేందుకు ప్రతీకగా షడ్రుచులతో మిళితమైన ఉగాది పచ్చడి సేవిస్తారు. ఎలాంటి అనుభవం ఎదురైనా స్థిరచిత్తంతో ఎదుర్కోవాలనే హితబోధ ఇందులో ఉంది.

**– ఉగాది పచ్చడి సేవనంతో వజ్ర సమానమైన దేహం...**

దీర్ఘాయుష్షు లభిస్తుందని పండితులు చెబుతున్నారు. తిథిని మన బ్రహ్మ, వారాన్ని మయబ్రహ్మ, నక్షత్రాన్ని త్వష్ట బ్రహ్మ, యోగాన్ని శిల్పి బ్రహ్మ, కరణాన్ని విశ్వబ్రహ్మ ఇలా పంచాంగాన్ని పంచబ్రహ్మలు సృష్టించారే ఈ పంచ బ్రహ్మలనే సనాతన బ్రహ్మలని పిలుస్తారు.పంచాంగ శ్రవణం ఎందుకు?తిథేశ్శ్రియమాప్నోతి వారాదాయుష్యవర్ధనం నక్షత్రాత్ హరతే పాపం యోగాద్రోగ నివారణం కణాత్కార్యసిద్ధిస్తు పంచాంగ ఫలముత్తమం కాల నిత్యకర్మకృత్ ధీమాన్ దేవతానుగ్రహం లభేత్. మనం ఏం చేసినా సత్ఫలితాలను ఆశిస్తాం. అందుకే పంచాంగ శ్రవణానికి ప్రయోజనాలను కల్పించారు. మహర్షులు, తిథుల శ్రవణ ఫలితంగా.... సంపదలు వార శ్రవణంతో... దీర్ఘాయుష్షు నక్షత్రం గురించి తెలుసుకోవడం వల్ల పాపహరణం..... యోగ శ్రవణములంగా రోగ నివారణ.. కరణ వీణ ఫలంగా కార్యటక్లై ప్రాప్తిస్తాయన్నారు. పండితులు కనకనే ఉగాదినాడు పంచాంగ శ్రవణంలో తరిస్తాదు

ఆధ్యాత్మిక కోణం బంధుమిత్రులతో జీవితాన్ని నిత్య నూతనంగా మలచుకోవడమే పర్వదినాల అంతరార్థం. ఉగాది కూడా అందరితో కలిసి వేడుకలా జరుపుకోవాలి. అబ్దాదౌ బంధుసంయుక్తే మంగళస్నానమాచరేత్ వస్త్రం రాభరణై రేహమలంకృత్య తత శ్రుచిః. ...ఉగాది కాల సంబంధమైన పర్వం కనుక ఆదిత్యుణ్ణి. విశ్వసృజనకు ఆరంభ దినం కాబట్టి సృష్టికర్త బ్రహ్మను ఆరాధించాలి. అలాగే ఇష్టదేవతలను పూజించి, పెద్దల ఆశీస్సులు అందుకోవాలి. శ్రీరామ నవమిని తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహించడం ఆచారం. దానికి ఆరంభదినం ఉగాదే.

యుగాది ....యుగాది ...యుగాది
తెలుగుమాట ..అది ......ఉగాది
చైత్రమాసం ..."స్వాగత మధుమాసం"
తెలుగింట ...నూతన వత్సర "పండగ వంట"
జగమంత "చైతన్య కాలం" ...
వచ్చుదన "ప్రకృతి శోభాకాలం"
ఆమని ఆగమ "అడవి సంబర కాలం"
పూల "పరిమళ" వేసవి కాలం ..
నూతనాలోచన "లక్ష్యం" ...
కొంగ్రొత్త "ఆశల కెరటం" ..
సంస్కృతి .."ఆచార వ్యవహారా" ..
ప్రతిబింబ .."నవ్య ఉగాది" ...
షడ్రుచుల వచ్చడి "ముఖ కవళికలు"
గరం మసాల వంటక "ఊరింపులు"
నూతన వస్త్ర "ఆనంద వరవశం"
పంచాంగ శ్రవణ "అనుభూతులు"
యుగాది ..యుగాది ..యుగాది
తెలుగునాట కొంగ్రొత్త "ఉగాది" ..



రచన : సురేష్‌బాబు, తోటమళ్ల, ఎస్ఏ (పీహెచ్‌వై)జెడ్పీహెచ్ఎస్, భద్రాచలం,

## భద్రాద్రి దేవస్థానం మాఢవీధుల భూబాధితులకు చెక్కులు పంపిణీ

-పాల్గొన్న ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, భద్రాచలం ఆర్డీవో, ఏఎస్పీ

భద్రాచలం, ప్రభాతవార్త :

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును టెంపుల్ సిటీగా పాత పూర్వ వైభవం రావాలని, దేవస్థానం అభివృద్ధి చేయడానికి కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేశారని అందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు అన్నారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలోని ఆర్డిఓ చాంబర్లో దేవస్థానం మాడవీధుల విస్తరణ కింద భూములు పోయిన కుటుంబాలకు ఏడుగురికి 02 కోట్ల 71 లక్షల 20 వేల 834 రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు సమక్షంలో ఆ కుటుంబాల వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 34 కోట్ల రూపాయలు విడుదల చేశారని, కానీ దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానని, వారి జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ కొరకు కల్పించాలని కోరగా, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సమస్య ఉండడం వలన చుట్టుపక్కల ఉన్న మాడవీధుల విస్తరణ కోసం భూ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా ముఖ్యమంత్రివర్యులు వెంటనే స్పందించి నిధులు విడుదల చేశారని, దేవస్థానం అభివృద్ధి కొరకు మాడవీధులలో నివాసం ఉంటున్న కుటుంబాలు కూడా స్పందించి వెంటనే భూమి ఇవ్వడానికి ఒప్పుకోవడంతో సమస్య పరిష్కారమై దేవస్థానం అభివృద్ధికి దోహదపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, ఏవో గవ్వ, ఆర్ఐ నరసింహారావు మరియు మాడవీధుల కుటుంబ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ చేస్తానంటే ఇరిగేషన్ శాఖ వద్దంటుందా ..?

- -అధికారులు అనుమతిస్తే ఊర చెరువు మినీ ట్యాంక్ బండ్ లా ఏర్పాటుచేసి అభివృద్ధి చేస్తాం
- -రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి
- -రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధికి నీటి పారుదల శాఖ సహకరించడం లేదనడానికి వారు ఇచ్చిన లేఖే నిదర్శనం
- -అనుమతులకై గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి

బూర్గంపహాడ్,మార్చి 29, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం గ్రామ ఊరచెరువును 30 లక్షల రూపాయల రోటరీ నిధులతో మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేయడానికి అనుమతి జారీ చేయమని గత సంవత్సర కాలం పై నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అండ్ జిల్లా మేజిస్ట్రేట్ వారిని అభ్యర్థించామని రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 తాజా మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికీ అనుమతుల కోసం ఎదురుచూస్తూ సంవత్సర కాలం పైగా గడిచిపోయింది. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ని కలిసి పరిస్థితి వివరించగా, వారి ఆదేశం మేరకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు నాగినేనిప్రోలు రెడ్డిపాలెం ఊర చెరువు అభివృద్ధికి అనుమతిస్తూ లేఖ ఇచ్చారు. ఆ లేఖ సారాంశం పొమ్మనలేక పొగ పెట్టినట్టుగా, అభివృద్ధి చేయవద్దు అని నేరుగా చెప్పలేక ముడు వైపులా నూతన కరకట్ట నిర్మాణం చేయవద్దని, చెరువు లోపల పూడిక తీయవద్దు అంటూ, అనేక ఆంక్షలతో కూడిన అనుమతితో లేఖ ఇచ్చారు.

**-ఊర చెరువు అభివృద్ధి వల్ల కలిగే ప్రయోజనాలు**

చెరువు లోతట్టు వ్యవసాయ రైతులు తమ పంటలకు తగినంత నీటి సరఫరా ద్వారా ప్రయోజనం పొందుతారు. పాడి పశువులు కూడా వాటి నీటి అవసరాలకు ప్రయోజనం పొందుతాయి. ఈ ఊర చెరువు అభివృద్ధి వల్ల మత్స్యకారులకు వారి జీవనోపాధిలో సహాయపడుతుంది. గ్రామస్తుల ఆరోగ్యం కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పడుతుంది. పిల్లలు పెడల్ బోటు షికారుతో ఆనందించవచ్చు.



బూసిరెడ్డి


**-అనుమతులకై గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలి**

ఈ ఊర చెరువు అభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులైన శాసన మరియు పార్లమెంటు సభ్యులు చొరవ తీసుకుని జిల్లా అధికారుల నుండి సత్వరమే పర్మిషన్ ఇప్పించాలని, ఈ ఊర చెరువు అభివృద్ధిపై ఆసక్తి ఉన్న గ్రామస్తులు కూడా జిల్లా కలెక్టర్ ని కలిసి పరిస్థితులను వివరించి ఈ ఊర చెరువు అభివృద్ధి కోసం తగు చర్యలు తీసుకోవాలని కోరాలని అన్నారు. అంతే తప్ప తాను ఒక్కడినే అధికారుల చుట్టూ తిరగడం తన వల్ల కాదని ఆయన తన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులకు, స్థానిక శాసనసభ్యునికి, పార్లమెంట్ సభ్యునికి ఈ ఊర చెరువు అభివృద్ధిపై ఆసక్తి లేకపోతే తాము తలపెట్టిన ఈ ఊర చెరువు అభివృద్ధిని విరమించుకోక తప్పదని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామ అభివృద్ధికి సహకరించి ఊరు చెరువు మినీ ట్యాంక్ బండుగా అభివృద్ధి చేసేందుకు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
## రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి



రఘునాథ పాలెం మార్చి 29 ప్రభాతవార్త

ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరెన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు. ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు. అర్హులకు భూ పట్టాలను ఆర్థితో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామ న్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు. శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడియం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నా మని అన్నారు. ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, మార్కెట్ మాజీ చైర్మన్ రాధా కిషోర్, ఎమ్మార్వో లూధర్ విల్సన్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారు
### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

క్రైమ్ ఖమ్మం మార్చి 29 ప్రభాతవార్త



పోలీస్ శాఖ వృత్తి కత్తి మీద సాము లాంటిదని వివిధ హోదాల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించారని జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు అన్నారు, శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలోఈనెల 31వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్న 9 మంది పోలీసు అధికారులకు వీడ్కోలు పలికారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ విరమణ పొందుతున్న వారు పోలీస్ శాఖ కు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు, విధి నిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు, పదవి విరమణ పొందిన వారందరూ కుటుంబ సభ్యులకు భావి జీవితం ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షి ంచారు, ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఎస్పెలు ఎండి యాకోబు, ఎన్ రాము, కృష్ణారావు, ఏఎస్ఐ సి ఎస్ బి, యు నాగేశ్వరావు, ఎస్ కె జానీ మియా హెడ్ కానిస్టేబుల్ ఆర్ రామారావు టి కృష్ణయ్య బి వెంకటేశ్వర్లు, లను కమిషనర్ సన్మానించారు, ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ ఏ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లాండ్ ఆర్డర్, జి, ప్రసాదరావు, ఏ ఆర్ ఏ సిపి, నరసయ్య, ఆర్ఐ కామరాజు

## ఖమ్మం నగరంలో రంజాన్ సందడి
### కిటకిటలాడుతున్న దుకాణాలు

ఖమ్మం కల్చరల్, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినం సమీపిస్తుండడంతో నగరంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడుతుంది. మసీదులు, చారిత్రక భవనాలు విద్యుత్ దీపాలతో దగదగ మెరిసిపోత ున్నాయి. నగరానికి ప్రత్యేకమైన హలీమ్ రుచులను ఆస్వాదిస్తూ రాత్రి వేళలో భారీ సంఖ్యలో ప్రజలు షాపింగ్ చేస్తుండడంతో నగరంలోని పలు వీధులు సందడి నెలకొంది. కమాన్బజార్, అజీజ్ గల్లి, కస్బా బజార్, మున్సిపాలిటి రోడ్డు లోని బట్టలు దుకాణాలు, బ్యాంగిల్ స్టోరులు వినియోగదారులతో కిటకిటలాడుతు న్నాయి. ముస్లిం కుటుంబాలు పండుగ రోజు తప్పనిసరిగా కొత్తబట్టలు, అలంకర వస్తువులు ధరిస్తారు. ఇందులో పేద, ధనిక తేడాలు లేకుండా ఐక్యత చాటుకుంటారు. సువాసన వెదజల్లే అత్తారు, టోపీలు, గాజులు, సేనిలు, సేమియాలు, ఖర్జూరాలు, బాదం, పిస్తా, కాజు లాంటి డ్రైఫ్రూట్స్ విక్రయదారులు కొనుగోలుదారులతో కళకళలాడుతున్నారు. సుగంధ ద్రవ్యాలతో తయారు చేసే అత్తరు మంచి సువాసనలు వెదజల్లుతాయి. అత్తరు సువాసనను బట్టి ధరలు ఉంటాయి. పండుగ రోజు కొత్త బట్టలు ధరించి ప్రత్యేక ప్రార్ధనల కోసం ఈద్గాల వద్దకు వెళ్ళే ముందు అత్తరు రాసుకొని వెళ్తారు. ప్రస్తుతం అత్తరు ధరలు రూ.50నుంచి



రూ.200కు పైచిలుకే. రంజాన్ రోజు ముస్లీంలు సుర్మాను పెట్టుకుంటారు. సుర్మాను కండ్లకుపె ట్టుకుంటే కళ్ళకు మంచిదని వారి విశ్వా సం. పేద, ధనిక తేడాలు లేకుండా ముస్లీం మహిళలు జ్యూయలరీస్ కొనుగోలు చేస్తున్నారు. ముక్కు పుడక, చెవి పోగులు, గాజులు లాంటి వాటిపై ఎక్కువ ఆసక్తి చూపు తున్నారు. వీటితో పాటుగా మెహంది కోనులు, శారీ పిన్నులు, బూట్లు తదితర వస్తువుల విక్రయాలు జోరుగా సాగు తున్నాయి. రంజాన్ పండుగకు ముస్లీం ఇళ్ళలో సేమియా, (షీకూర్మా) తప్పని సరిగ్గా చేసుకుంటారు. స్నేహితులను, ఆత్మీయులకు నోరు తీపి చేసి మతసామరస్యాన్ని చాటుకుంటారు. సేమియాలో ఉపయోగించే ఖర్జూర, కిస్మిస్, కాజు, పిస్తా, పుచ్చపప్పు, బాదం, అక్రోజ్ వంటి డ్రైఫ్రూట్స్ కొనుగోలు చేస్తున్నారు. తక్కువ ధరకు విక్రయించే చెప్పుల దుకాణాలు కోకోల్లుగా వెలిశాయి. పోటీపడి ప్రజలు కొనుగోలు చేస్తున్నారు




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## తాహశీల్దార్ రామకృష్ణ సేవలు ఆదర్శప్రాయం
### తహశీల్దార్ రామకృష్ణ పదవి విరమణ సభలో పలువురు వక్తలు

ఖమ్మం మార్చి29, ప్రభాతవార్త

38 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా రెవెన్యూ, వివిధ విభాగంలో విశేషమైన సేవలు అందించిన తాహశీల్దార్ పి. వి. రామకృష్ణ సేవలు భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఖమ్మంలోని గ్రాండ్ గాయత్రి హోటల్లో శనివారం తిరుమలాయపాలెం తాసిల్దార్ పివి రామకృష్ణ పదవి విరమణ సన్మాన మహోత్సవం పేషా అధ్యక్షులు సునీల్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. సీనియర్ తాహశీల్దార్ పివి రామకృష్ణ తను చేసే పనిలో నిబద్దత ఉంటుందని, తోటి సిబ్బందితో కలిసిమెలిసి ఒక కుటుంబ సభ్యుల మాదిరిగా తమ బాధ్యతలు నిర్వహించే వారిని పేర్కొన్నారు. డ్యూటీలో ఉండగా చేయాల్సిన పని తోటి సిబ్బందితో ఎలా చేయించుకోవాలి ఆయనకు బాగా తెలుసు అని, ఎవరిని నొప్పించకుండా, అనుకున్న పనిని సమర్థవంతంగా సకాలంలో పూర్తి చేయటంతో పాటు, ఉన్నత స్థాయి అధికారుల నుంచి వారు చూసిన లను సలహాలను ఎప్పటికప్పుడు పని పూర్తి చేయటంలో రామకృష్ణ నేర్పరి ప్రశంసనీయమని కొనియాడారు. రామకృష్ణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వివిధ శాఖలలో విధులు నిర్వహిస్తూ అందరిలో శభాష్ అందించుకున్న ఉన్నతమైన అధికారిగా రామకృష్ణ మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీరియస్ తాసిల్దార్ రామకృష్ణను ఉన్నత అధికారులు, తోటి ఉద్యోగులు, తెలంగాణ రాష్ట్ర ఎన్జీవోస్ సంగం అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు , పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు ప్రముఖులు, కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## అలరించిన ఉగాది కవి సమ్మేళనం

ఖమ్మం, మార్చి 29 ప్రభాతవార్త:



శ్రీ విశ్వావసు నామ ఉగాది పండుగను స్వాగతిస్తూ తెలంగాణ సాహితీ నిర్వహించిన కవి సమ్మేళనం అలరించింది. పలువురు కవులు సామాన్యుడు ఉ గాది అనే అంశంపై తమ కవితలు వినిపించారు. ఖమ్మం లోని మంచికంటి మీటింగ్ హాల్ లో శనివారం సాయంత్రం ప్రముఖ కవి డాక్టర్ కటు కోజ్వల రమేష్ అధ్యక్షత న జరిగిన ఈ కవి సమ్మేళనం లో పలువురు కవులు తమ గళాల ను వినిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చేకూరి శ్రీనివాసరావు, ప్రముఖ కవి జీవన్, టిపి ఎస్కె ఝాన్సీ కుమారి, ప్రముఖ కవయిత్రి పురిమళ్ల సునంద, వేముల సదానందం, కపిల రాం కుమార్, పసుమర్తి లక్ష్మణ్ రావు, మనోరమ, పాల్గొన్నారు. సభలో చిన్నారి బి.సుగంధిని రచించిన చిన్నారి చిట్టి కథలుఖి పుస్తకాన్ని సాహితీ పెద్దలు ఆవిష్క రించారు.

# మతసామరస్యంతోనే దేశాభివృద్ధి సాధ్యం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**




**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**

మతసామరస్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీకాలనీలో ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందని పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటుచేసే ఇఫ్తార్ విందుకు ఆత్మీయతకు, మతసామరస్యానికి నిదర్శనమన్నారు. అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు త్యాగరాజన్, ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వి.కృష్ణంరాజు, షేక్‌అబ్దుల్‌రవూఫ్, ఎండీ షాబుద్దీన్, సూరపాక రాములు, మిద్దెపాక శ్రీనివాస్, మల్లిఖార్జున్, బుర్రా వెంకటేశ్వర్లు, సంతోష్‌చరణ్, రామకృష్ణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, పూనెం శేఖర్, గాండ్ల సురేష్, రహీం, జీవరత్నం, కూచిపూడి బాబు, గణేష్‌రెడ్డి, ముస్లిం మతపెద్దలు ఎండీ హబీబ్, అమీనుద్దీన్, కుద్దూస్, ఇస్మాయిల్, ఇమామ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సింగరేణీయులకు మెడికల్ కార్డుకు గడువుపెంపు

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**



సింగరేణి మాజీ ఉద్యోగులు మెడికల్‌కార్డు పొందేందుకు గడువు పెంచినట్లు మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఈ మేరకు ఏరియా డీజీఎం(పర్సనల్) రమేష్ అధికారికంగా శనివారం ఒక ప్రకటన చేశారు. సింగరేణి ఉద్యోగిగా పనిచేసి వివిధ కారణాలతో పదవీవిరమణ పొందిన ఉద్యోగులు, వారి భార్యలతో కార్పోరేట్‌స్థాయిలో వైద్యసేవలు అందించే నిమిత్తం సింగరేణి యాజమాన్యం కల్పించిన సీపీఆర్‌ఎంఎస్ మెడికల్‌కార్డు సౌకర్యం కొరకు ధరఖాస్తు చేసుకునేందుకు యాజమాన్యం మరోమారు సర్క్యులర్ జారీచేసి చివరిసారిగా అవకాశం కల్పిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కార్పోరేట్ జారీచేసిన సర్క్యులర్ ప్రకారం ప్రస్తుతం మెడికల్‌కార్డు పొందని పదవీవిరమణ పొంది అర్హతకలిగిన ఉద్యోగులు రూ.60వేల కాంట్రిబ్యూషన్‌తో ఈ పథకంలో చేరవచ్చునని తెలిపారు. ఏప్రిల్ 15, 2025లోపు అవకాశం ఉన్న అర్హతకలిగిన మాజీ ఉద్యోగులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి పూర్తివివరాల కొరకు పర్సనల్ డిపార్టుమెంట్‌లోని ఏటీబీసెల్‌ను సంప్రదించాలని డీజీఎం పేర్కొన్నారు.

## డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అందరు పోరాడాలి

**- మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**

ప్రజలందరూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా పోరాడాలని మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డి.భద్రయ్య అన్నారు. ఆయన శనివారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నేటి సమాజంలో డ్రగ్స్ అత్యంత ప్రమాదకరంగా మారిందని, యువత భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్‌పట్ల యువత జాగ్రత్తగా ఉండాలని లేనిపక్షంలో కోలుకోలేని నష్టాన్ని పొందాల్సివస్తుందన్నారు. తొలుత డ్రగ్స్ చేకూర్చే నష్టాన్ని తెలియజేసే పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, డాక్టర్ రమేష్‌బాబు, రామతిరుపతి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సాంబమూర్తి, నాగిరెడ్డి, డాక్టర్ అశోక్, జబ్బర్, బూర్గుల సతీష్, శిరీష, నవీన, నవీన్, శ్రీకళ, నర్సింహారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిఒక్కరు సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- 10వ తరగతి విద్యార్థులకు సింగరేణి సీఅండ్‌ఎండీ ఆశీస్సులు**

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**



ప్రతిఒక్కరు సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు పాలిసెట్‌కు ధరఖాస్తు చేసి ఎంట్రన్స్ రాయాలని సింగరేణి సంస్థ సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం అన్నారు. ఆయన శనివారం ఫోన్‌ద్వారా మణుగూరు ఏరియా సింగరేణి హైస్కూలు 10వ తరగతి విద్యార్థులకు ఆశీస్సులను అందజేశారు. ఎటువంటి టెన్షన్ లేకుండా పరీక్షలు బాగారాయాలని సింగరేణి సంస్థకు మంచిపేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. సింగరేణి డైరెక్టర్(పా) వెంకటేశ్వర్లు సింగరేణి పాలిటెక్నిక్ కళాశాలలో చదివి ఉన్నతస్థాయికి చేరుకున్నారని ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేకశ్రద్ధతో విద్యార్థులను పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌టెస్ట్‌కు ప్రిపేర్‌చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం(ఎడ్యుకేషన్) జి.శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ సునీల్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం సాంబాయిగూడెం గ్రామంలో పేరంటాళ్లచెరువు అలుగువద్ద బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పేరంటాళ్లచెరువు అలుగుపడి సాంబాయిగూడెం-పగిడేరు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని, ఈ విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కొరకు బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.93కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి శంఖుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, త్వరగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీర్నాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, నీలకంఠేశ్వరస్వామి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి భిక్షం, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## అర్హులకే కొత్త రేషన్ కార్డులు మంజూరు

**- గిర్దావర్ గణపతి**

**పినపాక ప్రభాతవార్త మార్చి 29:**



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు అవుతాయని మండల గిర్దావర్ గణపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల తాసిల్దార్ అద్దంకి నరేష్ ఆదేశాలతో శనివారం మండల కేంద్రంలో నూతనంగా రేషన్ కార్డుకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులలో అర్హులకు కచ్చితంగా ప్రభుత్వం అందించే కొత్త రేషన్ కార్డులు అందుతాయని అయన తెలిపారు. మధ్యదలారులను ఎవరు ఆశ్రయించవద్దని దరఖాస్తుదారులను కోరారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక మీసేవ యాప్ సహాయంతో త్వరగా అర్హులకు రేషన్ కార్డులు అందాలనే ఉద్దేశంతో సివిల్ సప్లై అధికారులు ఆదేశానుసారం ఆన్లైన్ చేస్తున్నట్లుగా తెలియజేశారు.సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉంటుందని తెలియజేశారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హుల సంబందించిన వివరాలను ఆన్లైన్ చేస్తున్నట్లుగా తెలియజేశారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సిరిశెట్టి కమలాకర్ జెండా ఆవిష్కరించి, పార్టీ స్థాపన నాటి నుండి నేటి వరకు జరిగిన పరిణామాలను గుర్తు చేశారు. ఎన్టీఆర్ కు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఆయా గ్రామాల తెదేపా నాయకులు, గ్రామాలలో సర్పంచులు జెండాలు ఎగరేసి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో. జిల్లా నాయకులు పాయం లక్ష్మీనారాయణ. చందా రాఘవులు. పార్లమెంట్ ఎస్టి సెల్ అధ్యక్షులు వీసం సత్యనారాయణ. గుండ్ల కళ్యాణ్. సిరిశెట్టి సాయి తేజ మరియు తదితర్గులు పాల్గొన్నారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, 29 :**



మణుగూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ పినపాక నియోజకవర్గ నాయకులు వట్టం నారాయణదొర పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక చరిత్ర అని ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదని, తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికిందన్నారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ నాయకులు వాసిరెడ్డి చలపతిరావు, బచ్చల భారతి, మల్లీడి లోకేష్, మునునూరి చందర్‌రావు, యూవీ రాంబాబు, వెంకట్రావు, యార్లగడ్డ రాజా, శివకేశవులు, సత్యనారాయణ, అబ్దుల్ నబీ, పూర్ణ, హరికృష్ణ, మల్లిఖార్జున్, శ్రీను, రాజేష్, ప్రభాకర్‌రావు, సుధాకర్‌రావు, రామారావు, కొండబాబు, యాకూబ్, కమురున్నీసాబేగం, శ్రీదేవి, శాంత, రమ, ఉమాకర్, పవన్, సుమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మనపల్లిలో ముందస్తు ఉగాది సంబురాలు

**టేకులపల్లి, మార్చి 29, (ప్రభాతవార్త):**



సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగింపుగా బాల్య దశ నుంచే విద్యార్థుల్లో మన సంస్కృతి, సాంప్రదాయాలను ఎల్లప్పుడూ కొనసాగించే ఆలోచనతో ఉగాది పండుగ ప్రాముఖ్యత... కొత్త తెలుగు సంవత్సరాది గురించి విద్యార్థులకు చాటి చెప్పే విధంగా శనివారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు ఉగాది సంబురాలు నిర్వహించారు. ఉగాది ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. షడ్ రుచులతో ఉగాది పచ్చడిని తయారుచేసి విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. హెచ్.ఎం ఎం. జ్యోతిరాణి విద్యార్థులకు ఉగాది పండుగ ప్రాముఖ్యత గురించి వివరించారు. టీచర్ జర్పుల పద్మ, ఎండీఎమ్ నిర్వాహకులు సరోజ, పార్వతి లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

పుట్ట ఉపేందర్ యాదవ్ క్లింటు రోచ్ ఆధ్వర్యంలో ఇల్లెందు మండలం బొజ్జాయిగూడెం గ్రామంలో టిడిపి జెండా ఆవిష్కరణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుట్ట ఉపేందర్ యాదవ్ క్లింటూ రోచ్ ఆధ్వర్యంలో స్థానిక బొజ్జాయిగూడెం గ్రామంలో మాజీ ఎంపీటీసీ ఇల్లందు మండల టిడిపి మాజీ అధ్యక్షులు క్రీస్తు శేషులు మూగల ఆశలు విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి మూగల ఆశాలు గారి విగ్రహం వద్ద కొబ్బరికాయలు కొట్టి ఆశలు గారి విగ్రహానికి పూలమాల వేశారు. స్థానికులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా స్థానిక ఇల్లందు బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద ఉన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి టిడిపి ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుట్ట ఉపేందర్ యాదవ్ క్లింటూ రోచ్ లు మాట్లాడుతూ టీడీపీ పార్టీ స్థాపించి తొమ్మిది నెలలు అధికారం చేపట్టిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని కూడు గూడు గుడ్డ నినాదంతో ఆరోజు పార్టీ స్థాపించి పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చిన దేవుడు ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటా కల్పించిన మహా నేత బీసీలకు రాజకీయాలలో ముందుకు తీసుకువచ్చి ఎస్సీ ఎస్టీ బీసీలకు రాజకీయ ఎదుగుదలకు కృషి చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. అంతేకాకుండా పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన రన్నారు రానున్న రోజులలో చంద్ర బాబు గారి ఆధ్వర్యం లో తెలంగాణ లోనూ తెలుగు దేశం జెండా రెప రెప లాడుతుంది తెలంగాణ లోనూ తెలుగు దేశం పార్టీ అధికారం చేపడుతుంది అని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పుట్టా ఉపేందర్ యాదవ్ క్లింట్ రోచ్ నూతనపాటి వెంకటేశ్వర్లు పట్టణ ఎస్సీ సెల్ నాయకులు సాల్మన్ రాజు బీసీ సెల్ నాయకులు గూళ్ళ మొగిలి మూగల ఉపేందర్ శ్యామ్ కుమార్ రాయల సురేష్ రాంబాబు టిడిపి ఇల్లందు మండల తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు బాలాజీ నగర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పుట్టా అరుణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పన్నులకు ప్రత్యేక కౌంటర్లు

**ఇల్లందు, మార్చి 29, (ప్రభాతవార్త):**



ఆస్తి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించేందుకు ఉగాది, రంజాన్ పండుగలు ఉన్నందున మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సీహెచ్. శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణ ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. అలాగే ఆస్తి పన్ను బకాయిలపై పడే వడ్డీకి 90 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. బకాయిదారులు అసలు, 10 శాతం వడ్డీ మాత్రమే ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించాలని కోరారు. ఆస్తి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్ ఫీజులు సకాలంలో చెల్లించి ఇల్లందు పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## ఏప్రిల్ 15 వరకు హెల్త్ కార్డు కోసం చివరి అవకాశం

**ఇల్లందు అర్బన్, మార్చి 29, (ప్రభాతవార్త):**



సిపిఆర్ యంఎస్ ఎన్ఈ హెల్త్ కార్డు ఇంకా తీసుకోని మాజీ ఉద్యోగులకు ఏప్రిల్ 15 వరకు యాజమాన్యం అవకాశం కల్పించిందని ఏరియా జియం వి. కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో పనిచేసి పదవి విరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు సిపిఆర్ యంఎస్ (హెల్త్ కార్డు) ఇంకా తీసుకోని మాజీ ఉద్యోగులకు సింగరేణి సంస్థ చివరి అవకాశం కల్పించిందని, సింగరేణి యాజమాన్యం 10వ వేజ్ బోర్డు లేదా అంతకు ముందు వేజ్ బోర్డులలో పదవి విరమణ పొందిన ఉద్యోగులకు కూడా ఈ అవకాశం పొందడానికి అర్హులని తెలిపారు. సిపిఆర్ యంఎస్ ఎన్ఈ అభ్యర్థిత్వం పొందుట కొరకు రూ. 60 వేలు చెల్లించి, సిపిఆర్ యంఎస్ (హెల్త్ కార్డు) కొరకు ధరఖాస్తు చేసుకోవాలని, ఏదైనా కారణాల వలన ధరఖాస్తు చేసుకొని వారికి సింగరేణి యాజమాన్యం ఏప్రిల్ 15వరకు చివరి అవకాశం కల్పించిందని, ఇల్లందు ఏరియాలోని విశ్రాంత ఉద్యోగులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం

**ఇల్లందుటౌన్, మార్చి 29, (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో 1వ వార్డు సత్యనారాయణ పురంలో జెండాను ఆవిష్కరించారు. స్థానిక బుగ్గవాగు వద్ద గల ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ఆనాడు పేదవాడి ఆకలి తీర్చడానికి ఎన్టి రామారావు తీసుకున్న నిర్ణయమే రూ.2లకే కిలో బియ్యం అన్నారు. కూడు, గుడ్డ నినాదంతో, పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు, మహిళలకు ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఇలా ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించిందన్నారు. టీడీపీ మొట్టమొదటి సారి పార్లమెంట్ లో దళితుడిని స్పీకర్ చేసిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ, తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా రెవెన్యూ అందిస్తున్న హైదరాబాదును తీర్చిదిద్దిందని, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించిందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఈరోజు తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఉన్న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీలో ఓనమాలు నేర్చుకొని వెళ్లిన వారేనన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా పనిచేస్తుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కనీవిని ఎరగని మెజార్టీని ప్రజలు అందించారని తెలిపారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ తెలంగాణలో కూడా బలమైన శక్తిగా ఎదుగుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చెలిమల బాబు, దాసరి గోపాలకృష్ణ, శ్యామ్ తివారి, కారు నరసన్న, మైపా బాలరాజు, బాబు వారి, అయ్యోరి నాగరాజు, కడారి నటరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## అందరి కృషి వల్లనే మార్కెట్ యర్డుకు ఆదాయం



**ఇల్లందు టౌన్, మార్చి 29, (ప్రభాతవార్త):**

పాలకవర్గం, అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లనే ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదాయం వచ్చిందని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024 25 ఆర్థిక సంవత్సరంలో 127.48 లక్షలను అధికంగా వసూలు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా టేకులపల్లిలో మొదటి సారి మిర్చి యార్డు ప్రారంభించి 311 మంది రైతుల వద్ద సుమారుగా 1100 క్వింటాళ్ల మిర్చి క్రయవిక్రయాలు జరిపి సుమారుగా రూ. కోటి టర్నోవర్ చేయడం జరిగిందన్నారు. గత మార్కెట్ కమిటీ పాలకవర్గం కంటే ప్రస్తుత పాలకవర్గం మంచిగా పని చేస్తున్నదని, వ్యాపారంలో వెంటపడి మార్కెట్ యార్డ్ కు మార్పు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. రైతాంగానికి దోపిడీ జరగకుండా మార్కెట్ యార్డు ద్వారానే వ్యాపారులు కొనుగోలు చేయాలని కోరారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఇల్లందు పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని, వర్షాలపై ఆధారపడి పంటలు పండించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఏసీ గోడౌన్ ను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పత్తి, మిర్చి పంటలకు ఏసీ గోడౌన్ అవసరమని, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, తాను ఏసీ గోడౌన్ కొరకు సహకరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఏసీ గోడౌన్ వల్ల రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేవరకు సరుకు నిలువ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఉగాది, రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి వి. సుచిత్ర, గ్రేడ్ 3 కార్యదర్శి ఈ. నరేష్ కుమార్, సూపరింటెంట్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం 43వ ఆవిర్భావ దినోత్సవం

**టేకులపల్లి, (ప్రభాతవార్త):**



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా వేడుకలను శనివారం బోడు గ్రామంలో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి టిడిపి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాసిపాక రామస్వామి, పి.కృష్ణయ్య ,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

# అశ్వారావుపేట వార్త

## పేటలో టిడిపి ఆవిర్భావ వేడుకలు

అశ్వారావుపేట రూరల్, మార్చి 29 (ప్రభాతవార్త):



మండల కేంద్రం అశ్వారావుపేటలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల ఎన్‌టిఆర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అన్న ఎన్‌టిఆర్ పార్టీ స్థాపించి అతి తక్కువ సమయంలోనే అధికారంలోకి వచ్చి పేదల కోసం ఎన్నో బృహత్తర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల క్షేత్ర సందర్శన

అశ్వారావుపేట రూరల్, మార్చి 29 (ప్రభాతవార్త):



మహబూబ్‌నగర్ జిల్లా మల్యాలకు చెందిన రైతులు కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాలను క్షేత్ర సందర్శన చేయడానికి శనివారం వచ్చారు. ఈ సందర్శనలో భాగంగా రైతులు వానపాముల ఎరువు తయారీ గురించి, మునగ సాగు, కొబ్బరిలోని అంతర్ పంటలు, సుగంధ ద్రవ్యాలు, మామిడి రకాలు, పామాయిల్ తోటలను పరిశీలించారు. ఆర్యా ప్రాజెక్టు కింద శాస్త్రవేత్త క్రాంతికుమార్ ఈ క్షేత్ర సందర్శన ఏర్పాటు చేశారు. కళాశాలలోని నూతన వ్యవసాయ విజ్ఞానాన్ని తెలుసుకున్నందుకు గాను రైతులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కళాశాల సిబ్బంది డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ చరితలు కార్యక్రమాన్ని సమన్వయ పరిచి అవగాహన కల్పించారు.

## ప్రజాసంక్షేమం కోసం పాదయాత్ర

### - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల

పినపాక (ప్రభాతవార్త), మార్చి 29:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అభివృద్ధి సంక్షేమమే ఎజెండాగా పల్లె పల్లెకు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. ఇ బయ్యారం క్రాస్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలిపిన విధంగా ఆరు గ్యారెంటీల హామీల అమలుతో దేశంలోనే సంక్షేమాన్ని అందిస్తున్న తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానం దక్కిందని కొనియాడారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల్లో పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



## అమ్మవారిని దర్శించుకున్న సిఐ కరుణాకర్



అశ్వారావుపేట అర్బన్, మార్చి 29 (ప్రభాతవార్త):

స్థానిక సిఐ కరుణాకర్ శనివారం మండల పరిధిలోని వినాయకపురం శివారులో వేంచేసి ఉన్న చిలకలగండి ముత్యాలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి తిరునాళ్ళ నేపథ్యంలో ఆలయ పరిసరాలను ఆయన పరిశీలించారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అదే విధంగా 4,5 రోజులలో భక్తులు అధిక సంఖ్యలో జాతరకు రానున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు స్థానిక సిబ్బందిని అప్రమత్తం చేశారు.

## గండుగులపల్లిలో టిడిపి ఆవిర్భావ దినోత్సవం

దమ్మపేట, మార్చి 29 (ప్రభాతవార్త):




మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద మండల ఉపాధ్యక్షుడు వట్టి రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, తెలుగు రైతు అధ్యక్షులు గడ్డిపాటి సత్యనారాయణ, సొసైటీ ఉపాధ్యక్షులు కట్రం ఎర్రప్ప, చిలుకాబత్తుల ఆంజనేయులు, వెంపాటి చెన్నారావు, డాక్టర్ రాము, వెంకటేశ్వరరావు, పల్లెల గాంధీ, దొడ్డ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నూకాలమ్మగా దర్శనమిచ్చిన అమ్మవారు

### - జాతరకు పోటెత్తిన భక్తులు

అశ్వారావుపేట రూరల్, మార్చి 29 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. 3వ రోజు జాతర వేడుకలను తిలకించేందుకు భక్తులు చుట్టుపక్కల ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో రావడంతో భక్తులు ఆలయానికి పోటెత్తారు. ఇదిలా ఉండగా అమ్మవారు భక్తులకు శ్రీ నూకాలమ్మ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా అమ్మవారికి కుంకుమార్చన, చండీ పారాయణం, చండీహోమం, అర్చనలు, నివేదన, నీరాజన మంత్ర పుష్పాలు తదితర కార్యక్రమాలు జరిపారు.

## మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె



దమ్మపేట, మార్చి 29 (ప్రభాతవార్త):

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శనివారం మండలంలో పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో మండలంలోని గండుగులపల్లి, సీతారామపురం గ్రామ పంచాయతీలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. రెడ్యాలపాడులో మాజీ ఎంపిపి సోయం ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుండగా వారిని పరామర్శించి ఆరోగ్యవివరాలను తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ముష్టిబండ గ్రామంలో కుందుల ప్రభాకర్-పావని దంపతుల కుమారుడు ప్రణయ్ పుట్టినరోజు వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అదే గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన దాట్ల శ్రీను కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



దమ్మపేట, మార్చి 29 (ప్రభాతవార్త):

ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటన్నింటిని ఇప్పుడు విస్మరించిందని సిపిఎం నాయకులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని ముష్టిబండలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. ఆరు గ్యారెంటీలతో పాటు, వ్యవసాయ కూలీలకు, నిరుద్యోగులకు, నిరుద్యోగభృతి, విద్య, వైద్యానికి పెద్దపీట, రైతాంగానికి రూ.2లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15వేలు రైతుభరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12వేల భృతి, మహిళలకు రూ.2500లు ఇస్తామని చెప్పి అధికారం వచ్చిన తరువాత రాష్ట్రం దివాలా తీసింది, అప్పుల పాలైంది అంటూ హామీలు అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంబిస్తుందని అన్నారు. హామీలు అమలు చేయకుంటే ప్రజాపోరాటాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ మెడలు వంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జునరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాసరావు, యండ్రాతి అప్పారావు, కొలికిపోగు శ్రీనివాసరావు, కేశవరావు, కొప్పుల శ్రీనివాసరావు, రమేష్, జగన్నాధం, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో వైభవంగా ఉగాది జాతర మహోత్సవం

- అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి
- భారీగా తరలివచ్చిన భక్తులు, గ్రామస్తులు
- బందోబస్తు నిర్వహించిన పోలీసులు



కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం కొత్త లింగాల కోట మైసమ్మ దేవాలయంలో ఉగాది పర్వది నం సందర్భంగా మూడు రోజులపాటు సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న అమ్మవారి వార్షిక జాతర మహోత్సవము శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ డైరెక్టర్ రామిరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ ఉపాధ్య క్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఈవో నల్లమోతు శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ బి. వరప్రసాద్, అర్చకులు బాచి మంచి పుల్లయ్య శర్మ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి చరణ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్, మద్దినేని రమేష్ బాబు , దేవేం డ్ల రామకృష్ణ, షేక్ ఫత్తే మహ మ్మద్, తోటకూరి శివయ్య, సత్యమయ్య, యల్లమద్ది నరసింహారావు, ఎడ్లపల్లి బాబు , ఇట్టా శ్రీనివాసరా వు, తోటకూరి శ్రీనివాసరావు, హెచ్. బ్రహ్మాం, పగిడిపల్లి కాటయ్య, బొందల వెంకటేశ్వర్లు, ఉండాటి రాములు, ఏరుకుల రమేష్ , పండగ కోటి , చెరుకుమల్ల బ్రహ్మయ్య, కంకటి వెంకటేశ్వర్లు మాలోత్ ప్రేమ్ కుమార్, మాలోత్ సరిరామ్ నాయక్, దేశగాని శ్రీను, భక్తులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమైక్యతకు ప్రతీక ఉగాది

- కరస్పాండెంట్ మల్లెల
- బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా ఉగాది ఉత్సవాలు

కారేపల్లి మార్చి 29 ప్రభాతవార్త :



తెలుగు సంవత్సరాది ఉగాది పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించే క్రమంలో శనివారం మండల కేంద్రమైన కారేపల్లిలో గల బ్రిలియంట్ స్కూల్ లో ఉగాది పండుగ ప్రాముఖ్యాన్ని విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో ఉగాది ఉత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ..ఉగాది అంటే యుగానికి నాంది పలికిన రోజు అని, తెలుగు వారికి ఎంతో ప్రాముఖ్యం కలిగిన రోజు అని తెలిపారు.,ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండుగ జరుపుకొనిపంచాంగ శ్రవణం



వింటారన్నారు. రాబోయే సంవత్సరంలో పంటలు ఇతర అంశాలు రాజకీయాలు ఎలా ఉంటాయి అనేది పంచాంగం ద్వారా తెలుసుకొని ప్రజలు ముందుకు కొనసాగుతారన్నారు. షడ్రుచుల సమ్మేళనం ఐన ఉగాది పచ్చడి లాగ జీవితంలో అన్ని ఉంటాయి అని ...అందరూ కలిసి మెలిసి ఉండాలి అన్నారు అదేవిధంగా ఉగాది పచ్చడి తయారు చేసే విధానం చేసి విద్యార్థులకు చూపించారు చూపించారు అనంతరం విద్యార్థులచే నిర్వహించిన...సాంస్క ృతిక కార్యక్రమాలు ఆహుతులను, అలరించాయి. ఉగాది విశిష్టతను ఉద్దేశించి విద్యార్థులకు వక్తృత్వ పోటీలలో మాట్లాడారు... ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయులు వజిమోన్, షైనీ, ఇందిర, సరోజ, జ్యోతి, నరేష్, ఉమారాణి, పాల్గొన్నారు

# బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :

ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తగిలి మానసిక స్థితిని కోల్పోవడంతో పాటు ఎడమ కాలు సగభాగం కోల్పోయిన కామేపల్లి గ్రామానికి చెందిన శిరిడి సాయిబాబా మందిర పూజారి (అయ్యగారు) తాళ్లూరి జనార్ధన్ ను వారి స్వగృహంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ శనివారం పరామర్శించారు. అతనికి ఎలాంటి సహాయమైనా అందించగలమని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించగలమని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యువకులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా యువతకు రాజీవ్ యువ వికాస పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని, ఏప్రిల్ నెల 5 తారీకు వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయటం జరుగుతుందని, జూన్ నెలాఖరు నాటికి ఎంపిక కార్యక్రమం పూర్తవుతుందని తెలిపారు. అదేవిధంగా బేస్ మట్టం స్థాయిలో ఇండ్లు పూర్తి చేసుకున్న వారికి ప్రతి ఒక్కరికి పారదర్శకంగా, రాజకీయాలు వర్గాలకతీతంగా నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, యలమద్ది నరసింహా రావు, దేరంగుల సీతారాములు, బత్తుల శ్రీను, బండి ఎల్లయ్య, రాయల రమణ తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి శివాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కోరం, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి

- పునర్నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ

కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :



మండల కేంద్రమైన కామేపల్లి లో శిధిలావస్థకు చేరిన శివాలయాన్ని శనివారం ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సందర్శించారు. సుమారు 150 సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం పూర్వ వైభవాన్ని విశిష్టతను వివరిస్తూ నేడు అది శిధిలావస్థ లో ఉందని దీన్ని పునర్ నిర్మించేందుకు పూనుకున్నట్లు శివా లయ కమిటీ అధ్యక్షులు గొట్టు పర్తి శివాజీ వివరించారు. శివా లయ ప్రాంగణమంతా తిరిగి పరిశీలించారు. భారీ ఎత్తున చేపట్టిన శివాలయం పునర్ని ర్మాణానికి తమ వంతు పూర్తిస హకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, రె డబోతు గోపిరెడ్డి, మద్దినేని రమేష్ బాబు, దమ్మాలపాటి సత్యనారాయణ, స్థానిక మాజీ సర్పంచ్ అజ్మీర రామ్ దాస్ నాయక్, భూక్యా సీతారాము లు, బి. సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# తాళ్లగూడెంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కామేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ 43 వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను కామేపల్లి మండలం తాళ్ల గూడెం గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ మాట్లాడారు. ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ లో పార్టీ అధికారం లోకి తెచ్చే విధంగా కృషి చేస్తున్నారని తెలిపారు. నాయకులకు కార్యకర్తల కు ,అభిమానులకు పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాం క్షలు తెలియజేస్తూ కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని సత్యనారాయణ, ములకలపల్లి నాగేశ్వరరావు, పుచ్చకాయల రామకృష్ణ, తుమ్మలపల్లి వీరయ్య, చెరు కుపల్లి నరసింహారావు, కొమ్ము రామారావు, తాళ్లగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు తెల్లబోయిన సురేష్, ప్రధాన కార్యదర్శి గోక ర ఉపేందర్, రాంబాబు, జ ర్పల రామోజీ, బోల్లు రాఘవ య్య, చల్ల రవి, ఎన్. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి ఆవిర్భావ వేడుకలు

కారేపల్లి, మార్చి29 ప్రభాతవార్త:

తెలుగుదేశం 43వ ఆవిర్భావ వేడుకలు శనివారం కారేపల్లిలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ జిల్లా నాయకులు మండేపూడి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కరణలకు తెలుగుదేశం మారుపేరుగా అభివర్ణించారు. 43 సంవత్సరాల లో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పార్టీ కార్యకర్తల్లో బలంగా నిలబడిందన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం పాలన సాగిందన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిని మైలురాళ్లుగా మలచిన ఘనత తెలుగుదేశానికి సొంతం అన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో సైతం పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు, దుగ్గిన పూడి కొండలరావు, ఎలగందుల మధు, మారబోయిన రాము, రావూరి నాగేశ్వరరావు, డొంకిన రవీందర్, నరసింహారావు, వెంకటనారాయణ, బద్రు, కాసాని లక్ష్మీనారాయణ, శేషయ్య, బందే అలీ, తన్నీరు వెంకన్న, రామకృష్ణ, సక్రు, నాగేష్, సైదయ్య, రామారావు, వెంకటేశ్వర్లు, టిఎన్ఎస్ఎఫ్ మండలాధ్యక్షులు కొత్త వెంకట్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణికే తలమానికం సత్తుపల్లి బొగ్గు గనులు

**- 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించిన జే.వి.ఆర్ ఓసి ఉద్యోగులు**

**- ప్రోత్సాహక బహుమతులు ఇవ్వాలని వినతిపత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ నాయకులు**



*సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త :*
సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసీలో 2024 2025 ఆర్థిక సంవత్సరంలో యాజమాన్యం నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 112 లక్షల టన్నులు ( 12 మిలియన్లు ) సాధించిన సందర్భంగా జేవిఆర్ఓసి లో పనిచేస్తున్న సూపర్వైజర్లకు , ఉద్యోగులకు , కాంట్రాక్ట్ ఉద్యోగులకు , అధికారులకు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ( ఐఎన్టియుసి ) అభినందనలు తెలిపింది. సింగరేణిలోని అత్యధిక ఉత్పత్తి సాధించిన ఉద్యోగులకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ప్రోత్సాహ బహుమతులు ఇవ్వాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహల్లాద్ , మేనేజర్ రాజేశ్వరరావు లకు ఐఎన్టీయూసీ నాయకులు శనివారం వినతిపత్రం అందించారు.బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు సత్తుపల్లి బొగ్గు గనులు తలమానికం అని సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యం 72 మిలియన్ టన్నులలో సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఉద్యోగులు సమిష్టి కృషితో సుమారు 14 మిలియన్ల ఉత్పత్తి మరియు రవాణా సాధించిన ఉద్యోగులకు , అధికారులకు అభినందనలు తెలియజేశారు. సింగరేణి వివిధ ఏరియాలలో ఎక్కడా లేనివిధంగా అత్యధికంగా ఉత్పత్తి సాధించిన సత్తుపల్లి ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయాలని యాజమాన్యాన్ని కోరారు. సత్తుపల్లి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సత్తుపల్లి జనరల్ కార్యాలయం ప్రారంభించాలని కోరారు. ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారానికి సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి కొత్తగూడెం జనరల్ మేనేజర్ కార్యాలయం వెళ్లాల్సి వస్తుందని తెలియజేశారు.అదేవిధంగా సత్తుపల్లిలో సింగరేణిలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 4500 మంది ఉద్యోగుల కుటుంబాలు ఆరోగ్యం మరియు సంక్షేమ విషయమై ప్రస్తుత డిస్పెన్సరీని ఆధునికరించి అన్ని వసతులతో కూడిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ నాగ ప్రకాష్, రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి ), నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి ), జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి, సురేష్, ఐ వి రెడ్డి, నాయకులు రషీద్, చంద్రశేఖర్, బాలకృష్ణ, రామచందర్, దావూద్, కాజా మొయినుద్దీన్, నరేందర్, రత్నాకర్, కలవల శ్రీనివాస్, పొట్టి కిరణ్, మురళి, వెంకటస్వామి, జనగామ శ్రీనివాస్, షఫ్రక్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలను ప్రభుత్వం ఆదుకుంటుంది

**- అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే**



*సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త :*
జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలను శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద కలుసుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని వారికి భరోసా ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అయినా ఇందిరమ్మ ఇల్లు భూమిలేని పేదలకు ఇందిరమ్మ భరోసా కింద ఏడాదికి 12,000 రూపాయలు చొప్పున రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే రాగమయి చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యటం మాత్రమే కాకుండా, మరెన్నో సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు... అర్హులు గల ప్రజలు అందరికి సంక్షేమ పథకాలు అందుతాయి అని ప్రజల ప్రభుత్వాన్ని మీరందరూ దీవించాలని ఆమె కోరారు. జిల్లాకు చెందిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మంత్రివర్యులు బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గార్ల ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని తెలిపారు.. ఉపాధి హామీ కూలీల సమస్యలు గురించి అధికారులు తో ఈ మధ్య మాట్లాడటం జరిగింది అని తెలిపారు... ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఎండ తీవ్రత దృష్ట్యా టెంట్ లు, మంచి నీళ్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు చూసుకోవాలి అని, ఏమైనా బ్యాంక్ అకౌంట్ సమస్యలు ఉంటే ముందే చూసుకోవాలి అని పలు సూచనలు, సలహాలు ఎమ్మెల్యే అత్త రాగమయి తెలియజేసారు. ఈ కార్యక్రమం లో రుద్రాక్షపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు భరత్ కుమార్, ఒగ్గు భూపతి రెడ్డి, హాలవత్ అర్జున్, ధరవత్ కృష్ణ, గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వేంసూరు మండలంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*వేంసూర్,మార్చి 29. ప్రభాతవార్త:*



మండల కేంద్రమైన వేంసూరులో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.స్థానిక సెంటర్ లో తెలుగుదేశం దిమ్మె వద్ద జెండా ఆవిష్కరణ చేసి, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసారు.మరియు స్వీట్స్, పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం వృద్ధుల శరణాలయంలో బిస్కట్లు, స్వీట్స్, పండ్లు, మజ్జిగ అందచేసారు. ఈ కార్యక్రమంలో బొంతు భాస్కరరావు, బొంతు విజయలక్ష్మీ, బిట్ర మధు, బోలే, జాబిశెట్టి వెంకట్, ఆలపాటి చంద్రశేఖర్, ఈసూబూ, మలిశెట్టి భాస్కర్, వెంకటేశ్వరరావు, కారుమంచి శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కల్లూరు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, కెవిఆర్**

*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:*
కల్లూరు మండల ప్రజలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు ప్రత్యేక ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వము ఉగాది కానుకగా పేదలకు అందిస్తున్న సన్నబియ్యాన్ని అందిస్తున్నందుకు కల్లూరు, ముందుగా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తోట సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాసరావు, పసుపులేటి శ్రీనివాసరావు,తాండూ రాములు, రామదుగు పురుషోత్తమా చారి, శ్రీరామ్ యాదవ్ మొదలగువారు పాల్గొన్నారు.






## క్రీడాకారులకు వాలీబాల్, నెట్ బహుకరణ

*కల్లూరు, మార్చి 29, ప్రభాతవార్త:*



అంబేద్కర్ నగర్ వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ నాయకులు వసుమర్తి చంద్రరావు క్రీడాకారులకు శనివారం వాలీబాల్ మరియు నెట్ బహుకరించారు. ఈ సందర్భంగా వారికి అంబేద్కర్ నగర్ వాలీబాల్ క్రీడాకారుల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## సత్తుపల్లిలో దేశం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*సత్తుపల్లి మార్చి 29 ప్రభాతవార్త :*
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు సత్తుపల్లి మసీదు రోడ్డులో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం ఆ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఎన్టీఆర్ కాంస్య విగ్రహం వద్ద పార్టీ పతాకావిష్కరణ చేసి వేసవికాలం సందర్భంగా తెలుగుదేశం పార్టీ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ఏ ఆశయం కోసం అయితే ఆనాడు తెలుగుదేశం పార్టీని స్థాపించా రో ఆఆశయం నెరవేర్చటానికి దేశం తమ్ముళ్లు సిద్ధంగా ఉన్నారని పలువురు నేతలు పేర్కొన్నారు. అనంతరం మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పొట్రూ వెంకట రామారావు వినుకొండ రమేషు తిమ్మిటి రాంబాబు మల్లూరి మోహన్ రాచర్ల చందు రాచర్ల మోహన్రావువినుకొండ రమేష్, అనిల్ రెడ్డి పి సరస్వతి పలగాని రమ్య మట్టా సత్యవాణి మల్లెపల్లి కుసుమ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## శిక్షణ ఆర్థిక పరిపుష్టికి దోహదపడాలి.. మత్స్యకారులకు ముగిసిన శిక్ష



కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) : 'జలాశయాలలో మత్స్య అభివృద్ధి : యాజమాన్య పద్ధతులు' అను అంశంపై నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం(2వ బ్యాచ్) శనివారం 3వ రోజు విజయవంతంగా ముగిసింది. ఖమ్మం జిల్లా నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. జిల్లా మత్స్యశాఖాధికారి పీ. శివ ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించాలని కోరారు. మీ చుట్టుపక్కల ఉన్న మత్స్యకారులకు ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని వారితో పంచుకొని, వారికి కూడా చేపల పెంపకంలో సహకరించవలసిందిగా కోరారు. సీనియర్ శాస్త్రవేత్త, పాలేరు స్థానం హెడ్ డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ..నెల రోజులు నేర్పించాల్సిన ఈ కార్యక్రమాన్ని పట్టుదల, కృషి, నిబద్ధతతో శాస్త్రవేత్తలు మూడు రోజుల్లోనే మత్స్య రైతులకు సంపూర్ణంగా అర్థమయ్యేలా క్షేత్రస్థాయిలో రైతులకు తర్ఫీదు ఇవ్వారని తెలిపారు. చేపల పెంపకంలో వాడే వివిధ రసాయన పదార్థాల లాభనష్టాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా వివరించారు. ప్రొఫెసర్ డాక్టర్ జీ. విద్యాసాగర్ రెడ్డి, స్కూల్ ఆఫ్ ఫిషరీస్, సెంచరీన్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్, ఆర్. సీతాపూర్, వరలకేముండి, గజపతి జిల్లా ఒడిస్సా మాట్లాడుతూ.మత్స్యకారులందరూ అనుసరించి తమ జీవితాలలో వెలుగు నింపుకోవాలని కోరారు. డి. బాల గోపీనాథ్ జలాశయాలలో మత్స్య సంరక్షణ, మేనేజ్మెంట్ సాగు చెరువులలో ఫీడ్ (దాణా) యాజమాన్య పద్ధతుల గురించి సంక్షిప్తంగా వివరించారు. మత్స్య పరిశోధన స్థానం .చేపల పెంపకంలో వచ్చే వివిధ రకాల వ్యాధుల గురించి, వాటి నివారణ మార్గాల గురించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్య రైతులకు అందిస్తున్న వివిధ రకాల సబ్సిడీ పథకాల గురించి మత్స్య రైతులకు సంక్షిప్తంగా సీనియర్ రీసెర్చ్ ఫెలో శిగ నాగరాజు వివరించారు.

## బాలల హక్కులు పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత



కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) : బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి శ్రీలత అన్నారు. శనివారం కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ విభాగము కౌన్సిలర్ డీ నిరోష ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ పిల్లలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ నిరోష మాట్లాడుతూ 0నుంచి 18 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ సంబంధించిన విషయాలు అనగా బడిబయట పిల్లలకు, బాలికలకు, బాలకార్మికులకు, బాల్యవివాహములకు, భిక్షాటన, అక్రమ దత్తత తదితర విషయాల గురించి తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కూడా ఈ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏసీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ బాధ్యులను చట్టానికి అప్పజెప్పి, బాలలకు న్యాయం జరిగేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎస్సై నాగరాజు, సీడీపీవో ఉదయశ్రీ, మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, మండల మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్, ఎంపీవో రాంచందర్ రావు, ఏపీఎం తిరుమలరావు, కౌన్సిలర్ నిరోష, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




నేలకొండపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త): ఏప్రిల్ 13వ తేదీన వైరా పట్టణంలో జరుగనున్న టియుసిఐ జిల్లా ప్రథమ మహసభలను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్యపిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి నందు టియుసిఐ పాలేరు ఏరియా కమిటి ముఖ్య కార్యకర్తల సమావేశం నాయకుడు గోసు పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జి.రామయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా మారుస్తోందని ఆయన ధ్వజమెత్తారు. సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం టియుసిఐ నిరంతరం పోరాటాలు చేస్తున్నదని ఆయన చెప్పారు. కార్మికవర్గ పోరాటానికి టియుసిఐ మహసభలు స్ఫూర్తినిస్తుందని ఆయన అన్నారు. ఈ మహసభలలో అధిక సంఖ్యలో కార్మికులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ పాలేరు ఏరియా కార్యదర్శి పగిడికత్తుల రామదాసు, నాయకులు శీలం లెనిన్, ఎడ్లపల్లి ఉపేందర్, గొడుగు విజయ్, కత్తుల భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో పాస్టర్ల శాంతి ర్యాలీ.




.కూసుమంచి, మార్చి 29 (ప్రభాతవార్త) : కూసుమంచి మండల కేంద్రంలో మండలంలోని పాస్టర్లందరు కలిసి శాంతిర్యాలీ నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం దుండుగులచే హత్యగా వింపబడిన పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణాన్ని నిరసిస్తూ శనివారం కూసుమంచి మండల కమిటీ సంఘ కాపరుల ఆధ్వర్యంలో మండల పరిధిలో ఉన్న క్రైస్తవులు శాంతియుత ర్యాలీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు మాట్లాడుతూ ఈ విధముగా దుండగులు సంఘ క్షేమము, మార్పు కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న పాస్టర్ ను అత్యంత పాశవికంగా హత్య చేయడం హేయమని దుయ్యబట్టారు. తప్పుడు మార్గంలో ప్రయాణం చేస్తున్న యువతను సరియైన మార్గములో నడిపించుట కొరకై యువతకు మంచి సలహాలు, సూచనలు ఇస్తూ అనేకుల ప్రయోజనాల కొరకై జీవించుచున్న ఒక సంఘ కాపరి పగడాల ప్రవీణ్ అని అన్నారు. హత్య చేయడం యావత్ భారతదేశానికే అవమానంగా భావిస్తూ ఇటువంటివి మరల దేశంలో గాని, తెలుగు రాష్ట్రాలలో గాని పునరావృతం కాకుండా ఉండాలని, పాస్టర్ మరణానికి కారణమైన దుండగులను కఠినముగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తిరుమలయపాలెం, నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ నుండి దైవజనులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తపరిచారు. మండలంలో పనిచేయుచున్న దైవజనుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు యోహాను జాన్ వెస్లీ, లూకారాజు, క్రీస్తు దాసు, కరుణ కుమార్, తదితర సేవకులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీవో..

కూసుమంచి, మార్చి 28 (ప్రభాతవార్త) : జీళ్ళచెరువు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య ప్రారంభించారు. గ్రామ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీవో రామచంద్రయ్య ప్రారంభించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రజలకు తాగునీటిని అందించాలనే ఆలోచనతో చలివేంద్రాలను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సరిపడే విధంగా కుండల్లో ప్రతి రోజు తాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, కత్తి శ్యామ్, బాలబోయిన గోపి,



## చేతన ఫౌండేషన్ సేవలు అభినందనీయం



నేలకొండపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త): చేతన ఫౌండేషన్ వారు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి వెల్లడించారు. పేద ప్రజలకు చేతన ఫౌండేషన్ ద్వారా విరాళాలు సేకరించి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన ప్రశంసించారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా బాధ్యతగా సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని ఆయన చెప్పారు. శనివారం నేలకొండపల్లి లోని రైతు వేదిక నందు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, డిజిట ల్ టివిలు, ఫ్రిడ్జ్‌లు ఆయన పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు, స్థానిక ఎంఇవో బి.చలపతిరావు, ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, మైసా శంకర్, మామిడి వెంకన్న, చెరువు స్వర్ణ, గుండా బ్రహ్మం, జెర్రిపోతుల సత్యనారాయణ, జంగం లక్ష్మీనారాయణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజనీ, కనమర్లపూడి రమేష్, సామాల కోటేశ్వరరావు, కడియాల నరేష్, గుండా బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, చేతన ఫౌండేషన్ సభ్యులు ముత్తినేని సురేష్, కొమ్మినేని అనీల్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



నేలకొండపల్లి, మార్చి 29 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు శనివారం నేలకొండపల్లి నందు టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక పిఎస్సార్ సెంటర్ నందు స్వర్గీయ ఎన్‌టి రామారావు చిత్రపటంకు టిడిపి జిల్లా అడహక్ కమిటీ సభ్యుడు కొండబాల కరుణాకర్, స్థానిక మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆతర్వాత టిడిపి జండాను ఎగురవేసారు. కేక్ కట్ చేసి అందరికి పంచారు. పులిహార పంపిణీ చేసారు. అనంతరం, గువ్వలగూడెం గ్రామం లోని టిడిపి కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోగినేని వెంకట సీతారామారావు, సూరపనేని రామకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, మందపల్లి కోటేశ్వరరావు, తీగ వెంకటేశ్వర్లు, మల్లంపాటి లహరిన్, తలశిల గోపాలరావు, నల్లమల వెంకటేశ్వర్లు, తాటికొండ నాగేశ్వరరావు, వీసంశ్రీనివాసరావు,మస్తాన్‌రావు పాల్గొన్నారు.

# నేడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

## -జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
## -భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు
## -ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా-మీడియా సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం బ్యూరో మార్చి 29, ప్రభాత వార్త

:ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని,



ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు. కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు. అమరావతి భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని, హైదరాబాద్ ఇల్లెందు భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు. సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షిం చాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలకు అపూర్వ స్వాగతం



తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు బిల్లుపాడుకు వచ్చిన తుమ్మల





నాగేశ్వరరావుకు జక్కంపూడి తనయులు కిషోర్,రాము ఆధ్వర్యంలో అపూర్వ ఆదరణ లబించింది. బిల్లుపాడు క్రాస్ రోడ్డు నుంచి ద్విచక్ర వాహనాలు, కార్లతో ర్యాలీ నిర్వహించగా, గిరిజన మహిళలు నృత్యాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి కిషోర్, రాము, చంద్రశేఖర్, సామినేని రామప్పారావు, దీవెల సతీష్, జక్కంపూడిరమేష్ పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణి



తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

రంజాన్ పర్వదినం సందర్భంగా శనివారం తల్లాడ మండలంలోని ముస్లిం సోదరులకు అహ్మద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తల్లాడకు చెందిన షేక్ అహ్మద్ జ్ఞాపకార్ధం ఆయన కుమారులు షేక్ అక్బర్, షేక్ ఖదీర్‌పాషా కుటుంబ సభ్యుల సహకారంతో 500 కుటుంబాల ముస్లిం సోదరులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సదర్ షేక్ మస్తాన్, నాయర్ సదర్ షేక్ మెహరాజ్, గాలీబ్, మజార్, షేక్ యూసుఫ్, ముస్లిం మత పెద్దలు ఎండి.బహాదూర్, ముస్తఫా, సైదా తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో చలివేంద్రం ప్రారంభం



తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో గ్రామపంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలెవరికి తాగునీటి ఇబ్బంది కలగకుండా ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సెక్రటరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరి వెంకటేశ్వర్లుకి అన్నారుగూడెం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం నడుచుకోండి

తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త



పంచాయితీలో షాపింగ్ కాంప్లెక్స్ వేలంలో దక్కించుకున్న వారు నిబంధనల ప్రకారం వ్యాపారాలు చేసుకోవాలని ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు కోరారు. శనివారం పంచాయితీ కాంప్లెక్స్‌లో వేలం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మేరకు నెలనెలా పంచాయితీకి అద్దె చెల్లించాలని కోరారు. వివాదాలకు తావు లేకుండా లబ్దిదారులు పంచాయితీలో వ్యవహారాలు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.

# తనను శాసించే చనువు జక్కంపూడికే ఉండేది

### జక్కంపూడి లాంటి మిత్రుడి వల్లే రాజకీయాల్లో రాణించా
### విగ్రహావిష్కరణలో కంట తడి పెట్టిన తుమ్మల

తల్లాడ, మార్చి 29, ప్రభాతవార్త

అతనికి ఏ పదవులు, అధికారం లేకపోయినా తనను ఈ జిల్లాలో, రాష్ట్రంలో శాసించే అధికారం దివంగత జక్కంపూడి కృష్ణమూర్తికే ఉండేదని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో తన సహచరుడు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ కార్యక్రమం అనంతరం మారెళ్ళ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుమ్మల మాట్లాడుతూ ఓ మిత్రుడిగా, సహచరుడిగా, విశ్వసనీయత కలిగిన వ్యక్తిగా, నా కష్టసుఖాల్లో భాగస్వామి అయి, తాను రాజకీయాల్లో అణగదొక్కబడ్డ అభివృద్ధిలో నడిచిన జక్కంపూడి లాంటి నాయకుడు ఉండటం వల్లే సుదీర్ఘ కాలం పాటు రాణించానని అన్నారు. చిరకాలం ఆస్వాదించిన వ్యక్తిగా ప్రజల్లో నిత్యం అతని రూపంలో విగ్రహం చూడటం కోసం గ్రామస్థులు, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ కార్యక్రమం తనకు ఇష్టం లేకపోయినా హాజరయ్యానని ఓ దశలో కంట తడి పెట్టారు. కొంత మంది మోసం చేసినా, దగా చేసినా కన్నీళ్ళను కళ్ళల్లో పెట్టుకునే



ఉన్నాడు తప్పా తన మాటను ఏనాడూ ఖాతరు చేయకుండా ఉండలేదని, ఆయన రూపం, వ్యక్తిత్వం మీ అందరికీ తెలిసిందేనని గుర్తు చేశారు. జక్కంపూడి కృష్ణమూర్తి తనతో సుదీర్ఘ కాలం కలిసి పనిచేశారని, తనకు ఇద్దరు కుమారులు ఉండగా చిన్న కుమారుడు రాముకి ఇబ్బంది లేదని, పెద్ద కుమారుడు కిషోర్‌నే తన చేతుల్లో పెడుతున్నానని జక్కంపూడి తనతో చేసిన వ్యాఖ్యలను సభలో గుర్తు చేస్తూ, కుమారులు ఇద్దరు కూడా ఆయన ఊహించిన దానికంటే ప్రజలతో మమేకమవుతున్నారని, జక్కంపూడికి హామికి ఇచ్చిన విధంగి కిషోర్‌కు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని సభలో వెల్లడించగా ప్రజలు హర్షధ్వానాలతో చప్పట్లు కొట్టారు. తాను ఎంతో మందికి పదవులు ఇప్పించానని, కొన్ని సందర్భాల్లో అతడిని మోసం చేసి పదవులు రాకుండా అడ్డుపడ్డా తనతోనే జీవితాంతం నడిచిన ఏకైన వ్యక్తి జక్కంపూడి కృష్ణమూర్తి అని గుర్తు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో తన వెంట ఉండాల్సిన జక్కంపూడి లేకపోవడం ప్రజలతో పాటు తనకు బాధిస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ తనకు జక్కంపూడితో అసెంబ్లి ఎన్నికల సమయంలోనే పరిచయం ఏర్పడిందని, ఆనాడే తనను మండల వ్యాప్తంగా సమావేశాలు నిర్వహింపజేసి ప్రజలకు పరిచయం చేసిన జక్కంపూడి కృష్ణమూర్తి గెలిచాక ఏ కార్యక్రమంలో కూడా పాల్గొనలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ టిడిపి జక్కంపూడికి ఋణపడి ఉందని, చంద్రబాబు అనేక సార్లు జక్కంపూడిని పేరుతో పిలిచిన సంఘటనలను గుర్తు చేశారు. మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు జక్కంపూడితో ఉన్న సానిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ కంటతడి పెట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, చల్లగుండ్ల నరసింహారావు, కొత్తూరు ప్రభాకరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, గుత్తా వెంకటేశ్వరరావు, కోమటి జయరాం, వేమన్న సురేష్, దిరిశాల వెంకట్రామయ్య, కాపా సుధాకర్, దిరిశాల నరసింహారావు, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, తూము వీరభద్రరావు, అడపా అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వావసు నామ సంవత్సరానికి స్వాగతం

**ఖమ్మంకల్చరల్, ప్రభాతవార్త:**
వసంత ఋతువు ఆగమనం.. కోయిలమ్మ రాగాలు.. షడ్రుచుల సమ్మేళనం.. చైత్ర శుద్ధ పాడ్యమి రోజు తెలుగువారి లోగిళ్ళ కొత్త సంవత్సరం ప్రారంభమే ఉగాది. ఆరు రుచుల ఉగాది పచ్చడతో పండుగ సంబరాలతో తెలుగు నూతన సంవత్సరం శ్రీవిశ్వావసు నామాకు ఆహ్వానం పలుకుతున్నారు. ఉగాది అంటే ఆరంభమని అర్థం. ఏడాదిలో వచ్చే 12నెలలను ఒక సంవత్సరంగా లెక్కిస్తారు. తెలుగు చైత్రమాసంలో మొదట వచ్చే తిథిని ఉగాదిగా జరుపుకోవడం తెలుగు వారి సాంప్రదాయం. ఈ ఏడాది మార్చి 30 ఆదివారం శ్రీవిశ్వావసునామ సంవత్సరం ప్రారంభమవుతుంది.

ఉగాది అంటే పచ్చడ ప్రత్యేకం. ఆరు ఋతువులకు సంకేతంగా ఆరు రుచులతో ఉగాది పచ్చడ తయారవుతుంది. వేపపువ్వు, మామిడికాయ, చింతపండు, బెల్లం, కారం. ఉప్పు వేసి ఉగాది పచ్చడను తయారు చేస్తారు. ఉగాది పేరు చెప్పగానే ముందుగా గుర్తుకు వచ్చేది మన తెలుగు పండుగ అని ఉగాది నుండేతెలుగు సంవత్సరం మొదలవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి తొలి పండుగ. ఈ రోజు కొత్త స సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహశాంతుల లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండటానికి పంచాగశ్రవణాన్ని చేస్తారు. ఉగాది ప్రాముఖ్యం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున బ్రహ్మ సృష్టిని నిర్మించడం ప్రారంభించారని నమ్ముతారు. మత్స్యావతారము ధరించిన విష్ణువు సోమకుని సంహరించి వేదాలను బ్రహ్మకప్పగించిన సందర్భంగా ఉగాది ఆచర ణలోకి వచ్చెనని పురాణప్రతీతి. బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్రమాస శుక్లపక్ష ప్రథమ దినాన సూర్యోదయ వేళ సమగ్రంగా సృష్టించాడంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్ష, వర్షాధికులను బ్రహ్మదేవుడు ఈనాడు ప్రవర్తింపచేసాడన్నదిపెద్దల భావన. అంతే కాదు వసంత ఋతువు కూడా అప్పుడే మొదలవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందికి గుర్తుగా ఉగాది పండుగను జరుపుకుంటారు. శాలివాహనుడు పట్టాభిషేకుడైన దినం కారణంగా ఈ పండుగ ప్రాశస్తంలోకి వచ్చిందని మరోక గాథ.

# సకల శుభాలకు ఆది.. ఉగాది



"ఉగాది" మరియు "యుగాది" అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. "ఉగ" అనగా నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి "ఆది" "ఉగాది" అంటే సృష్టి ఆరంభమైనదినమే ''ఉగాది''. "యుగము" అనగా ధ్వయము లేక జంట అని కూడా అర్థము. ఉత్తరాయణ, దక్షి ణాయనములనబడే ఆయద్వయసంయుతం "యుగం" (సంవత్సరం) కాగా, ఆ యుగానికి ఆది (సంవత్సరాది) యుగాది అయింది. యుగాది శబ్దానికి ప్రతిరూపమైన ఉగాదిగా వ్యవహృతమైనది. ఒక్క తెలుగు సాంప్రదాయంలోనే కాక మరాఠీలు గుడి పద్వాగా నూ, తమిళులు పుత్తాండు అనే పేరుతో, మలయాళీలు విషు అనే పేర లతోను, సిక్కులు వైశాఖీ గానూ, బెంగాలీలు పాయ్లా బైశాఖ్ గానూ జరుపుకుంటారు. ఉగాది భావాన్ని తెలిపేది ఉగాది పచ్చడి. షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలకు ప్రతీక. జీవితం అన్ని అనుభవములు కలిగినదైతేనే అర్థవంతం అని చెప్పే భావం ఇమిడి ఉంది. పచ్చడిలో ఉండే ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి, అనుభవానికి ప్రతీక. బెల్లంతీపిఆనందానికి సంకేతం. ఉప్పు జీవితంలో ఉత్సాహం, రుచికి సంకేతం. వేపపువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు. చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించవలసిన పరిస్థితుల. పచ్చిమామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులు. ప్రొద్దునే ఇంటి ఆడవారు పచ్చడి తయారు చేసి దేవునికి నైవేద్యంగా పెడతారు. ఇంట్లో వారంతా స్నానం చేసి, కొత్త బట్టలు కట్టుకొని పరగడుపున ఉగాది పచ్చడి తిని తర్వాత అల్పాహారం తీసుకుంటారు. ఆ రకంగా తమ జీవితాలు అన్ని భావాల మిశ్రమంగా ఉండాలని ఆకాంక్షిస్తారు. పండుగ తయారి ఒక వారం ముందే పండుగ పనులు మొదలవుతాయి. ఇంటికి వెల్లవేసి, శుభ్రం చేసుకుంటారు. కొబ్బట్టలు, కొత్త సామాగ్రి కొనడంలో ఉత్సాహం, పండుగ సందడి ఒక వారం ముందే మొదలవుతుంది. పండుగ రోజున తెల్లవారు జామునే లేచి, తలస్నానం చేసి ఇంటికి మామిడి తోర ణాలు కడతారు. పచ్చటి మామిడి తోరాణాలకు ఈ రోజుకు సంబంధించి ఒక కథ ఉంది. శివప చిత్రులు గణపతి, సుబ్రమణ్య స్వాములకు మామిడి పండ్లంటే ఎంతో ప్రీతి. సుబ్రహ్మణ్యుడు ఏ ఇంటికి పచ్చని మామిడి తోరణాలు కట్టి ఉంటాయో ఆ ఇంటిలో సంపద, మంచి పంట కలుగుతుందని దీవించాడని కథ. ప్రతి ఇంట ముందు ఆవు పేడతో కల్లాపి జల్లి, రంగు రంగుల రంగవల్లులు తీర్చి దిద్దుతారు. శాస్త్రయుక్తంగా తమ ఇష్టదైవానికి పూజ చేసుకుని కొత్త సంవత్సరం అంత శుభం కలగాలని కోరుకుంటారు. ఆరోగ్య ఐశ్వర్యాలను ఆకాంక్షిస్తారు. ఈ రోజున కొత్త పనులు వ్యాపారాలు మొదలెడతారు. ఇంటింట ప్రత్యేక వంటకాలు తయారు చేస్తారు. పులిహోర, బొబ్బట్లు, పాయసం, అలాగే పచ్చి మామిడి కాయతో వంటకాలు విశేషం."త్యామస్థ శోక నరాభీష్ట మధుమాస సముద్భవ నిబామి శోక సంతప్తాం మమ శోకం సదా కురు"ఈ మంత్రం చదువుతూ ఉగాది పచ్చడి తినాలని శాస్త్రాలు చెప్తున్నాయి. ఉగాది పచ్చడి ఆహారంలో ఉండే ఔషధ గుణాన్ని వృక్ష సంరక్షణ అవసరాన్ని ఆయుర్వేదానికి ఆహారానికి గల సంబంధాన్ని చెప్పడమే కాక పండుగలకు, ఆచారాలకు సముచిత ఆహారానికి గల సంబంధాన్ని చాటి చెప్తుంది. ఉగాది రోజున తినే పచ్చడిలో కొత్త చింతపండు, లేత మామిడి చిగుళ్ళు, అశోక వృక్షం చిగుళ్ళు, కొత్త బెల్లం, వేపపూత, మామిడి కాయ ముక్కలు, చెరుకు ముక్కలు, జీలకర్ర లాంటివి ఉపయోగించాలి. ఈ పచ్చడి శారీరక ఆరోగ్యానికి కూడా ఎంతో శ్రేష్టమని ఆయుర్వేదశాస్త్రం పేర్కొంటుంది. ఈ పచ్చడిని ఖాళీ పొట్టతో తీసుకున్నప్పుడు ఆరోగ్యానికి మంచిందంటారు. వేపపూత పచ్చడికి శాస్త్రంలో నింబకుసుమ భక్షణం అని పేరుంది. సంవత్సరమంతా అనారోగ్యం లేకుండా హాయిగా ఉండేందుకు ఈ పచ్చడి ఉపకరిస్తుందని వైద్యులు చెప్పేమాట. అయితే ఒక్కపూట తింటేనే అంతఫలితం వస్తుందా అని కొందరంటారు. కానీ ఈ వేపపూత పచ్చడిని సేవించటం చైత్రశుక్ల పాడ్యమి నుండి పూర్ణిమ వరకు కాని లేదా కనీసం ఉగాది పండుగ నుండి తొమ్మిది రోజుల పాటైనా వసంత నవరాత్రుల వరకు అయినా సేవించాలి. అలా సేవిస్తే వాత, పిత్త, శేష్మాల వల్ల ఏర్పడే దోషాలు హరిస్తాయి. కాలక్రమంలో ఉగాది పచ్చడిలో లేత మామిడి చిగుళ్ళు అనేక చిగుళ్ళు. ఇలాంటివన్నీ మానేసి వేపపూత, బెల్లం ముక్కలను ఉపయోగించడం కనిపిస్తుంది. పూర్వం లేత వేప చిగుళ్ళు ఇంగువ పొంగించి బెల్లం, సైంధవలవణం కలిపి కొద్దిగా నూరి చింతపండు, తాటి బెల్లం కాని పటిక బెల్లం కాని వాము, జీలకర్ర, మంచి పుసుపు కలిపి నూరే వారు. ఈ మిశ్రమాన్ని అరతులం వంతున ప్రతిరోజు ఖాళీ కడుపుతో ఉగాది నుడి తొమ్మిది రోజులు కానీ, పదిహేను రోజులు కానీ, వీలును బట్టి సేవించేవారు. ఈ పద్ధతంతా చాలా మంది మరచిపోయారు. ఉగాది పచ్చడి తిన్న తర్వాత శాస్త్ర విధిగా ఉగాది పండుగను జరుపుకునేవారు. పూర్ణకుంభ లేక ధర్మకుంభ దానాన్ని చేస్తుంటారు. ఈ ధర్మకుంభ దానం వల్ల సంవత్సరంమంతా కోరిన కోరికలు తీరుతాయన్నది నమ్మకం. నగరంలోని దేవాలయాలలో తెల్లవారు జామునుండే ప్రత్యేక అభిషేకాలు, పూజలు సాయంత్రం వేళలో పంచాంగ శ్రవణం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. సాహితీ సంస్థలు కవిసమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఉగాది పండుగ శోభతో ఖమ్మంలో వసంతం విరభూస్తుంది. శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో అందరికి మంచి జరుగాలని ఆశిద్దాం..

## టీడిపి కార్యాలయంలో ఘనంగా 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్ మార్చి 29 ప్రభాత వార్త**
తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యలయంలో పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరిష్ చంద్ర అధ్యక్షతన ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డా" వాసిరెడ్డి రామనాథం గారు, హాజరై వారి చేతుల మీదుగా కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు, అనంతరం కార్యాలయం నుండి డీ జే పాటలతో ర్యాలీగా బయలుదేరి ఎన్టీఆర్ సర్కిల్ లోని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించి తిరిగి కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, డాక్టర్ రామనాథం




మాట్లాడుతూ.. అన్న ఎన్టీఆర్ గారు ఇదే రోజు మార్చి 29న 1982లో టిడిపి పార్టీని స్థాపించి 9 నెలల్లోనే 294 అసెంబ్లీ సీట్లలో 202 గెలుచుకొని పార్టీని అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని చేపట్టడం వారికే సాధ్యం అయిందని అన్నారు.రూ. 2కే కిలో బియ్యం, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, పింఛన్లు వంటివి పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు రాజకీయాల్లోనూ తండ్రీ ఆస్తిలో వాటా ఇచ్చి అనేక కొత్త పథకాలతో పలు సంస్కరణలు తీసుకొచ్చిందని, పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు 10 సార్లు ఎన్నికలు జరగగా అందులో 6 సార్లు అధికారం చేజిక్కించుకుందని గర్వంగా తెలిపారు, అనంతరం పార్టీ కోసం శ్రమించిన సినియర్ కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం చేసి, మరియు కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో గుత్తా సీతయ్య, మంద వెంకటనారాయణ, చుండూరు రాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, మేకల సత్యవతి, మీగడ రామారావు, మందపల్లి రజిని, చంద్ర రవికుమార్, నల్లమల రంజిత్, అబ్దుల్ మజీద్ పాలడుగు కృష్ణ ప్రసాద్, చింతనిప్పు నాగేశ్వరరావు, నాగండ్ల లక్ష్మణ్, తీగుళ్ల రమణ, మురళి, బాతరాజు కనకయ్య, గుండెపిన్ని నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్, ఫైనాన్స్ లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఉచిత శిక్షణ

### జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

**ఖమ్మం, మార్చి 29, ప్రభాతవార్త :**
హైదరాబాద్ స్కూల్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా బిసి అభ్యర్థులకు బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ లో ఒక నెల నాన్ రెసిడెన్షియల్ ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించబడుతుందని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్రైనింగ్ ప్రోగ్రాం పూర్తయిన తరువాత ప్రైవేటు బ్యాంకుల్లో ప్లేస్మెంట్ కల్పించడం జరుగుతుందని, డిగ్రీ పూర్తి చేసి 26 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు వున్న బిసి అభ్యర్థులు ఏప్రిల్ 8లోగా ఆన్ లైన్ లో www.tgbcstudycircle.cgg.gov.in నందు తమ దరఖాస్తును సమర్పించాలని, పై శిక్షణ కార్యక్రమానికి బీసీ అభ్యర్థులకు ఏప్రిల్ 12న ఆన్ లైన్ ట్రైనింగ్ టెస్ట్ ను ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తారని, ఆన్ లైన్ స్క్రీనింగ్ టెస్ట్ లో వచ్చిన మార్కుల ఆధారంగా (30) మంది అభ్యర్థులను ఎంపిక చేస్తారని, అభ్యర్థి తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్షా 50 వేలు, పట్టణ ప్రాంతంలో 2 లక్షలు లోపు ఉండాలని, మరిన్ని వివరాలకు 04029303130 ఫోన్ నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మే డే సందర్భంగా అందించే పురస్కారాల కొరకు నామినేషన్ ఫారాలను సమర్పించాలి

### ఉప కార్మిక కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి

### ఏప్రిల్ 10లోగా నామినేషన్ ఫారాలను సమర్పించాలి

**ఖమ్మం, మార్చి 29, ప్రభాతవార్త**
మే డే సందర్భంగా అందించే శ్రమ శక్తి, పారిశ్రామిక ఉత్తమ యాజమాన్య పురస్కారాల కొరకు ఏప్రిల్ 10 వ తేదీలోగానామినేషన్ ఫారాలను సమర్పించాలని ఉప కార్మిక కమిషనర్ కే. విజయభాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్మికుల కృషిని గౌరవించడం, సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలను ప్రోత్సహించడం కోసం కార్మిక శాఖ ద్వారా ప్రతి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో నిర్వహించే మే డే ఉత్సవం ఈ ఏడాది కూడా 2025 మే 1వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు, ఈ సందర్భంగా కార్మికుల సంక్షేమం కోసం విశిష్ట సేవలు అందించిన కార్మికులు, ట్రేడ్ యూనియన్ నాయకులకు ప్రతిష్టాత్మక శ్రమ శక్తి పురస్కారాలు ప్రదానం చేయబడతాయని, ట్రేడ్ యూనియన్లతో, కార్మికులతో సఖ్యతను పరిరక్షించి, రాష్ట్ర ప్రగతికి విశేషంగా సహకరించిన చిన్న, మధ్య, పెద్ద తరహా పారిశ్రామిక యాజమాన్యాలకు ఉత్తమ యాజమాన్య పురస్కారాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, యాజమాన్యాలు ఖమ్మం ఉప కార్మిక కమీషనర్ కార్యాలయం నుండి నామినేషన్ ఫారాలు పొంది, సంబంధిత పత్రాలతో కలిపి ఏప్రిల్ 10వ తేదీ లోపు తిరిగి సమర్పించాలని, నామినేషన్ ప్రక్రియ, ఇతర వివరాల కోసం ఖమ్మం ఉప కార్మిక కమిషనర్ కార్యాలయంలో సంప్రదించాలని ఉప కార్మిక కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## అన్ని మతాల సారం భిన్నత్వంలో ఏకత్వం

### కమిషనర్ సతీమణి చైర్ పర్సన్ నిష్టా శర్మ

**క్రైమ్ ఖమ్మం మార్చి 29 ప్రభాతవార్త:**
అన్ని మతాల సారం భిన్నత్వంలో ఏకత్వమని, జిల్లా పోలీస్ కమిషనర్ సతీమణి కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ నిష్ఠ శర్మ అన్నారు, శనివారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలోని ఈ పాఠశాలలో ముందస్తుగా ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ రెండు పండగల యొక్క విశిష్టతను వివరించారు, అనంతరం చిన్నారులకు వివిధ రకాల పండ్లు ఉగాది పచ్చడని అందించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాసరాజు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థులు పాల్గొన్నారు,